ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శనివారం | 6 సెప్టెంబర్ 2025 | ■ 12 పేజీలు



## రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు

■ విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా చేతుల మీదుగా అర్హుల ప్రదానం



# తక్షణ సాయం రూ.10 కోట్లు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ వరద సహాయం ఉమ్మడి జిల్లాకు రూ.10 కోట్లు.. ■ ఉమ్మడి జిల్లాలో 3 జిల్లాలకు కేటాయింపు ■ ఒక జిల్లాకు ఐదు కోట్లు

■ భారీ వరదల నేపథ్యంలో అత్యవసర పనులకు నిధుల విడుదల ■ తీవ్ర నష్టం వాటిల్లిన రోడ్ల మరమ్మత్తు పనులు వెంటనే ప్రారంభించాలి

■ జిల్లా కలెక్టర్లకు పూర్తి అధికారాలు ■ 'గిరి' గ్రామాల్లో బీటీ రోడ్లకు రూ.13.12కోట్లు ■ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

భారీ వర్షాలు, వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన జిల్లాల కలెక్టర్లకు తక్షణ ఉపశమనం కింద రూ.10కోట్లు, సాధారణ నష్టం చోటు చేసుకున్న జిల్లాల కలెక్టర్లకు రూ.5కోట్ల చొప్పున విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టం జరిగిన పలు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జిల్లాకు పది కోట్ల చొప్పున నిధులు విడుదల చేసింది. అత్యవసర సమస్యల పరిష్కారం కోసం ఈ నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో ప్రధానంగా ధ్వంసం అయిన రోడ్ల మరమ్మతులకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ... ఆయా జిల్లాల కలెక్టర్లకు పూర్తి అధికారాలను ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలోని నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు రూ.10 కోట్ల చొప్పున నిధులు విడుదల చేయగా... మంచిర్యాల జిల్లాకు ఐదు కోట్లు కేటాయించారు. భారీగా ఆస్తి నష్టం జరిగిన జిల్లాలకు తక్షణ అవసరాలు కోసం పది కోట్ల చొప్పున విడుదల చేశారు. అంతకు మించిన సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైన జిల్లాలకు ఐదు కోట్ల చొప్పున నిధులు విడుదల చేశారు. ఇందులో భాగంగానే నిర్మల్, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు 10 కోట్ల చొప్పున నిధులు విడుదల కాగా... మంచిర్యాల జిల్లాకు 5 కోట్ల నిధులు విడుదలయ్యాయి.

12





## నేడు జనం నుంచి జలంలోకి..

■ నిమజ్జనోత్సవానికి పటిష్ట బందోబస్తు ■ ప్రజలకు అందుబాటులో కంట్రోల్ రూం

■ 600 మంది పోలీసులు, 350 సీసీ, ప్రత్యేక బలగాలు, డ్రోన్ కెమెరాలతో నిఘా

■ జిల్లా కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి ■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

■ బైంసాలో ముగిసిన నిమజ్జనోత్సవం ■ సమీక్షించిన నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల..

ఆదిలాబాద్ పట్టణలో శనివారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనోత్సవానికి 600 మంది పోలీసులు, 350 సీసీ, డ్రోన్ కెమెరాలతో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పట్టణంలో 8 క్లస్టర్లు ఎనిమిది సెక్టార్లుగా విభజించి అడుగడుగునా పోలీసు సిబ్బందిని బందోబస్తులో ఉంచినట్లు తెలిపారు. 23 సమస్యాత్మక ప్రాంతాల్లో పికెట్స్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

రూ.700 కోట్ల విచారణ

## ఏమైందో ఎమ్మెల్యే చెప్పాలి

మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

రూ.700 కోట్ల అవినీతి వడ్ల కొనుగోలులో జరిగిందని అసెంబ్లీ తీర్మానం చేపించి, సీబీసీఐడీ విచారణ కోరిన ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు చెప్పిన మాటలు ఎటూ పోయాయాని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ప్రశ్నించారు. పట్టణంలోని ఐబీ విశ్రాంత భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ... వడ్ల కొనుగోలు అవినీతి, రైస్ మిల్లర్లపై కేసులు ఏమయ్యాయో ప్రేమ్‌సాగర్ రావు సమాధానం చెప్పాలన్నారు.

3



## పేదల కోసమే ఇందిరమ్మ ఇండ్లు

12



■ పేదవాడి సొంతింటి కలలు సాకారం..

■ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వతో భాగస్వామ్యంతో గిరిజనులకు ఇండ్లు..

■ లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలను అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

■ గిరిజనులు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : వెడ్మ బొజ్జు

గిరిజనులు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఇంద్రవెల్లి, సిరికొండ మండలాలు కలపి 402 మంది పివిటిజి లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ రాజరి షా, ఎంపీ గోడం నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.



# గణనాథుల నిమజ్జనానికి సర్వం సిద్ధం

**కుమ్రంభీం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

**ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అధికారులు**

**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

గణనాథుల నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న వినాయకుడు శనివారం శోభాయాత్రకు గంగమ్మ చెంతకు చేరనున్నారు. గణేశ్ నిమజ్జనోత్సవానికి అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. గణేశ్ మండపాల వద్ద ఏర్పాటు చేసిన గణనాథులు గత తొమ్మిది రోజుల పాటు ఘనంగా నవరాత్రోత్సవాలను పూర్తి చేసుకొని నిమజ్జనం శనివారం నిర్వహించేందుకు అంతా సిద్ధమవుతున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలోని మున్సిపల్ అధికారులు, రెవెన్యూ, పోలీసులు సమన్వయంతో పని చేసి నిమజ్జమహోత్సవానికి ఏర్పాట్లు చేశారు. కాగజ్‌నగర్ మున్సిపాల్టీలోని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు సమీప పెద్దవాగులో ఏర్పాట్లు చేశారు. నిమజ్జన కేంద్రం వద్ద లైట్లు, కంట్రోల్ రూం ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం చేసేందుకు అధికారులు క్రేన్‌ను తెప్పించారు. అందుబాటులో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. నిమజ్జనం చేసే స్థలాలను చిన్న పిల్లలను తీసుకరావద్ద అధికారులు మండలీల వారికి సూచించారు. సిర్పూరు డివిజన్‌లో సమస్యాత్మక ప్రాంతాలను అధికారులు గుర్తించారు. జిల్లా ఎస్పీ క్రాంతిలాల్ ఆధ్వర్యంలో ఏఎస్పీ చిత్తరంజన్ రెండ్రోజులుగా పూర్తి స్థాయిలో పర్యవేక్షించారు. ఈ నిమజ్జన కార్యక్రమానికి 400 మంది పోలీసు సిబ్బందితో నిమజ్జన కార్యక్రమానికి నిర్వహించనున్నారు. విగ్రహాలను తరలించేందుకు విద్యుత్ వైర్లు ఆటంకం లేకుండా ఉండేందుకు సబ్ డివిజన్ ఇంజనీర్ నాగరాజు ఆధ్వర్యంలో టెక్నికల్ అధికారి జగన్ పర్యవేక్షణలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అలాగే రూట్ మ్యాప్ వద్ద విద్యుత్ వైర్లు సమస్య లేకుండా నూతనంగా పోల్స్‌ను ఏర్పాటు చేశారు. కాగజ్‌నగర్‌లోని గజముఖ గణనాథ మండలి వద్ద ఏర్పాటు చేసిన 19 అడుగుల విగ్రహం తరలించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకు ప్రత్యేక రూట్ మ్యాప్ ఇచ్చారు. 19 అడుగుల విగ్రహం వాహనంపైకి తరలిస్తే మరో మూడు అడుగు పెరిగే అవకాశం ఉండడంతో ముందస్తుగానే ప్రణాళిక ఇచ్చారు. ఈ మార్గం విద్యుత్ వైర్లను తొలగించారు. అలాగే చెట్ల కొమ్మలను కూడా కొట్టేశారు. నిమజ్జనం చేసే స్థలం వరకు పూర్తి క్లియరెన్స్ చేశారు.

**నిబంధనలు పాటించాలి..**

మండలీల నిర్వాహకులు నిబంధనలు తప్పకుండా పాటించాలని పోలీసులు చెబుతున్నారు. పధానంగా మండపాల వద్ద ఏర్పాటు చేసిన గణనాథ విగ్రహాల ఊరేగింపు సమయంలోట్రాక్టర్ డ్రైవర్ తప్పకుండా లైసెన్సు కలిగి ఉండాలి. అలాగే మద్యం ఎట్టిపరిస్థితుల్లో సేవించకుండా చూసుకోవాలి. గణనాథుడి విగ్రహాలను వీలైనంత త్వరగా ట్రాక్టర్‌లో పెట్టేట్టు చూసుకుంటే శోభాయాత్ర త్వరితగతిన పూర్తి చేసుకునే అవకాశాలుంటాయి. డీజేలకు అనుమతి ఇవ్వలేదు. ఘర్షణలు తలెత్తితే వెంటనే కంట్రోల్ రూంకు సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు.

**నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే..**

కాగజ్‌నగర్ పెద్దవాగు నిమజ్జన స్థలాన్ని శుక్రవారం సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలు నిమజ్జానికి తీసుకుంటున్న ఏర్పాట్లపై అధికారులతో అడిగి తెలుసుకున్నారు. పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈయన వెంట స్థానిక నాయకులున్నారు.



## అంగన్‌వాడీ కేంద్రంలో ఆరోగ్య పరీక్షలు

**కుభీర్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతోపాటు గర్భిణీలు, బాలింతలకు స్థానిక ఆరోగ్య కార్యకర్తలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రక్త నమూనాలు సేకరించి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. చిన్నారులకు బరువు ఎత్తు కొలతలు తీశారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి మాత్రలను పంపిణీ చేశారు. కంటి చూపు మందగించిన మహిళలకు స్థానిక ఎల్వీ ప్రసాద్ పరీక్ష కేంద్రానికి పంపించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్తలు సరస్వతి, మహిజా శుభ్రత, పోషకాహారం, రోగనిరోధక శక్తి పై అవగాహన కల్పించారు. తల్లి బిడ్డల సంరక్షణ, శుభ్రత, పోషణ కోసం ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు తీసుకోవాలన్నారు. రక్తపోటు, షుగర్ హీమోగ్లోబిన్ టెస్టులు చేయడంతో పాటు ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ టాబ్లెట్లు అందించారు. పుట్టిన ప్రతి బిడ్డకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో టీచర్ సత్యశీల, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## భైంసాలో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం





**ముథోల్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో బొజ్జ గణపయ్యకు ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా వీడ్కోలు పలికారు. అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో శుక్రవారం గణేశ్ నిమజ్జన వేడుకలు ముగిశాయి. గురువారం నిమర్జనం శోభాయాత్ర నిర్వహించగా, శుక్రవారం ఉదయం వరకు నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. భారీ బందోబస్తు నడుమ కొనసాగిన శోభయాత్రలో దాదాపు 600 మంది పోలీసులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల,ఏఎస్పీ అవినాష్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ ఎప్పటి కప్పుడు నిమజ్జన వేడుకలపై నిఘా కనబరిచారు.

## సీసీ రోడ్డు వేయాలని కాలనీ వాసుల నిరసన

**కాసిపేట, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ దళిత వాడలో రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే ఎమ్మెల్యే స్పందించి రోడ్డు వేయాలని దళితులు డిమాండ్ చేశారు. మాదిగ హక్కుల దండోరా సంఘం ఆధ్వర్యంలో బురద రోడ్డుపై శుక్రవారం బైఠాయించి నిరసన తెలిపారు. గ్రామంలోని 8వ దళిత వార్డులో రోడ్డు లేక వర్షాలు పడితే మొత్తం బురదమయమవుతుందని, నడవడానికి కూడా తీవ్ర ఇబ్బందిగా ఉంటుందని పేర్కొన్నారు. మాదిగ హక్కుల దండోరా మండల అధ్యక్షుడు రమేష్, నర్సయ్య, మల్లేష్, మురళి, వెంకటేష్, సాయి, వంశీ పాల్గొన్నారు.





## తైబజార్ టెండర్ ప్రక్రియ రద్దు చేయండి

**బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**


**నిర్మల్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న తైబజార్ వసూళ్లు వెంటనే నిలిపివేయాలని చిరు వ్యాపారులు ఎలాంటి రుసుము చెల్లించవద్దని బిజెపి శాసనసభ పక్ష నేత నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నిర్మల్ పట్టణంలో తై బజార్ కారణంగా చిన్న చిన్న వ్యాపారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులతో మాట్లాడి తైబజార్ టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని కోరారు. పట్టణంలోని చిన్న చిన్న వ్యాపారులు ఇక నుండి వ్యాపార నిర్వ హణ కొరకు ఎటు వంటి రుసుము చెల్లించకూడదని, వ్యాపారాలు సాఫీగా కొనసాగించుకోవాలని మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

## పెండింగ్ వేతనాలు ఇప్పించండి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మూడు నెలలుగా వేతనాలు రాక కుటుంబ పోషణ భారంగా మారింది. మీరు చొరవ తీసుకుని పెండింగ్ వేతనాలు ఇప్పించాలంటూ మున్సిపల్ కార్మికులు ఎమ్మెల్సీ దండే విఠల్ కలిసి వేడుకున్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన్ను కలిసి కార్మికులు వినతి పత్రం అందజేశారు. పెండింగ్ వేతనాల కోసం ఇప్పటికే మున్సిపాలిటీ కమిషనర్ పలు మార్లు విన్నవించి.. కార్యాలయం ఎదుట ఆందోళన చేసిన తమ గోడు ఎవరు పట్టించుకోలేదని వాపోయారు. మీరు చొరవ తీసుకుని పెండింగ్ వేతనాలు చెల్లించాలని చర్యలు తీసుకోవాలని కోరారు.



## విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం



**మందమర్రి, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.అనిత, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మందమర్రిలో మహాత్మ పూలే రెసిడెన్షియల్ పాఠశాల, బెల్లంపల్లిలోని మైనారిటీ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరంను అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ రెండు ఆశ్రమ పాఠశాలలో రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు వైద్యాధికారులు మూడు రోజుల పాటు వైద్య శిబిరాలు ఉంటాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.అనిత ఆదేశించారు. మహాత్మ జ్యోతి పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో సుమారు 51 మందికి పరీక్షలు చేయడం జరిగింది. అదేవిధంగా 14 మందికి చర్మ సంబంధిత అలర్జీకి సంబంధించిన చికిత్స చేశారు. ముగ్గురిని మందమర్రి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పంపించి ఐవీ ఫ్లూట్ ద్వారా చికిత్స అందించారు. ఈ పాఠశాలలో డ్రైడే తో పాటు కిచెన్ గదులు పరిశీలించి దోమల మందు పిచికారి చేయించారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రమేష్,వైద్య సిబ్బంది, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదే విధంగా బెల్లంపల్లిలో మైనారిటీ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో కూడా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సుమారు 212 మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా ఇందులో 15 మందికి పాజిటివ్ కేసులు గుర్తించారు. అదేవిధంగా చర్మ సంబంధిత ఎనిమిది మంది విద్యార్థులు కంటికి సంబంధించిన ఇద్దరు ఇతర సమస్యలతో 24 మందిని గుర్తించి వైద్య శిబిరంలో చికిత్సలు చేశారు. ఈ పాఠశాలలో దోమల మందు పిచికారి చేయించారు. డాక్టర్ సుచరిత తోపాటు ఆర్బీఎస్కే సిబ్బంది పద్మ డిపిహెచ్ఎన్, వైద్య సిబ్బంది ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి రెసిడెన్షియల్ పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాట్లు చేశామని తెలియజేశారు.



# నిమజ్జనానికి భారీ బందోబస్తు

- 600 మంది పోలీసు సిబ్బంది..
- 350 సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ కెమెరాతో నిఘా
- 8 సెక్టర్లు, 8 క్లస్టర్లు, 23 పికెట్స్, రూఫ్ టాప్ బందోబస్తు
- ప్రజలకు అందుబాటులో కంట్రోల్ రూంల ఏర్పాటు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణం గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుని నిమర్జన కార్యక్రమానికి సిద్ధమవుతుంది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి అప్రమత్తతో ఉంటూ పటిష్ట బందోబస్తు చర్యలను చేపట్టిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ముఖ్యంగా పట్టణంలో 600 మంది పోలీసు సిబ్బందితో నిమర్జనోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా 350 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. పట్టణంలో 8 క్లస్టర్లు ఎనిమిది సెక్టార్లుగా విభజించిన సిబ్బందిని అడుగడుగునా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో గణపతి ఉత్సవాలను పూర్తి చేసుకొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పట్టణంలో ముఖ్యమైన ప్రదేశాల నందు సమస్యాత్మక ప్రాంతాల నందు 23 పికెట్స్ ను ఏర్పాటు చేసి శాశ్వతంగా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా సిఐ స్థాయి అధికారిని ఏర్పాటు చేసి రెండు స్ట్రైకింగ్ ఫోర్సులను ఏర్పాటు చేసి 15 మంది పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచారు. పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క దారిలో సెక్టర్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షిస్తారన్నారు. ప్రధానమైన రోడ్ల నందు రూఫ్ టాప్ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. పట్టణంలో 15 మంది కెమెరా సిబ్బందిలను ఏర్పాటు చేసి సమస్యల సృష్టించే వారిని వీడియోగ్రఫీ ద్వారా గుర్తించడం జరుగుతుందన్నారు. డ్రోన్ కెమెరాతో పట్టణంలోని పరిస్థితిని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా రెండు బృం టదాల సిబ్బందిని మఫ్టీలో ఉంచి ఆకతాయిల మరియు ప్రజలను రెచ్చగొట్టే వారి పై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా 20 మంది స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పట్టణంలో విధులను నిర్వర్తిస్తుండన్నారు. ప్రజలు తెలియజేసినటువంటి సూచనలు పాటించాలని తెలిపారు. నిమర్జనం ఉత్సవాలలో డీజే లకు అనుమతి లేదని, కనులకు హాని చేసే లేజర్ లైట్లకు, పేపర్ సెల్ లో యంత్రాలకు అనుమతులు లేవని తెలిపారు. ఓపిక తో ఉంటూ ప్రజలతో ప్రశాంతంగా వ్యవహరిస్తూ ముందుకు సాగించాలని సూచించారు. పట్టణంలో 15 మంది సీఐలు, నలుగురు డిఎస్పీలో,ఇద్దరు అడిషనల్ ఎస్పీ లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ పర్యవేక్షిస్తూ బందోబస్తు కొనసాగించడం జరుగుతుందన్నారు. చివరి గణపతి నిమర్జనం పూర్తి అయ్యేంతవరకు జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తతోనే వ్యవహరిస్తుందని శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా సిబ్బందికి సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో ప్రజలకు సమాచారం తెలిపేందుకు రెండు కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి సమాచారం అందించబడుతుందన్నారు. అదేవిధంగా రెండు నిమర్జనం ప్రదేశాలు పెన్గంగా మరియు చాంద (టి)లో మహిళా సిబ్బందితో కలిపి బందోబస్తు ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించమని సూచించారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా రెండు వేల గణపతి విగ్రహాలను ప్రదర్శించినట్లు ఇప్పటివరకు దాదాపు జిల్లా వ్యాప్తంగా పదిహేను వందల గణపతుల నిమర్జనాలు విజయవంతంగా పూర్తి చేసుకుని, రేపటి కి 450 గణపతి విగ్రహాల నిమర్జనం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మిలాద్-ఉన్-నబి సందర్భంగా
# రక్తదాన శిబిరం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మిలాద్-ఉన్-నబి సందర్భంగా ఆదిలాబాద్ యువజనులు ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానా, పుత్లిబౌలిలో రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం చేసిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, మైనారిటీల సంక్షేమ అధికారి కలీం హాజరయ్యారు. ముందుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆవరణలో మొక్క నాటారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 140 యూనిట్ల రక్తం సేకరించడం జరిగిందనీ, సేకరించిన రక్తం ప్రభుత్వ రక్త బ్యాంక్ (రిమ్స్ఆదిలాబాద్)కు అందజేయడం జరుగుతుందనీ, తద్వారా అవసరమైన సమయంలో ప్రాణాలను రక్షించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్షాత్ అహ్మద్ ఖాన్ కన్వీనర్గా, ఆమేర్ పటేల్ కో-కన్వీనర్గా నిర్వహించారు. అలాగే మక్దూమ్ సిద్దిఖీ, అబ్రార్ అహ్మద్, ఇర్షాద్ వారి మొత్తం బృందం నాయకత్వంలో చురుకైన పాత్ర పోషించారు.



# రూ.700 కోట్ల విచారణ ఏమైందో ఎమ్మెల్యేనే చెప్పాలి

- వరి ధాన్యం, రైస్ మిల్లుల దొంగలు అరెస్ట్ అయ్యారా?
- ఎమ్మెల్యే అసమర్థతనే యూరియా కొరతకు కారణం
- 2కిలోల చొప్పున దోచుకున్న కొనుగోలు కేంద్రాలు
- నిజాలు బయట పెడితే తట్టుకోలేవన్న దివాకర్ రావు

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

రూ.700 కోట్ల అవినీతి వడ్ల కొనుగోలులో జరిగిందని జడ్పీ తీర్మానం చేపించి, సీబీసీఐడీ విచారణ కోరిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చెప్పిన మాటలు ఎటూ పోయాయాని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ప్రశ్నించారు. పట్టణంలోని ఐబీ విశ్రాంత భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ... వడ్ల కొనుగోలు అవినీతి, రైస్ మిల్లర్లపై కేసులు ఏమయ్యాయో ప్రేమ్సాగర్ రావు సమాధానం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే పట్టింపులేనితనం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సరఫరా చేయాల్సింది పోయి ప్రతిపక్షాలపై ఆరోపణలు చేయడం అన్యాయమన్నారు. కనీస అవగాహన లేకుండా రైతులకు మేలు చేస్తున్నట్లుగా వీడియో కాల్ లో ఎమ్మెల్యే మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు.ఇంటింటికి ఎరువులు పంపిస్తానని రైతులను మభ్య పెట్టడం ప్రేమ్ సాగర్ రావుకే దక్కిందన్నారు. మాజీ సీఎం కెసిఆర్ హయాంలో ఏనాడైనా యూరియా కష్టాలు రైతులకు వచ్చాయా? అని ప్రశ్నించారు.ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్సీగా వున్నప్పుడు ఎప్పుడైనా రైతుల కోసం ఏమైనా మంచి పనులు చేసిన సంఘటనలున్నాయా? అని నిలదీశారు. గూడెం ఎత్తిపోతల పథకంతో ప్రేమ్ సాగర్ రావుకు ఎలాంటి సంబంధం లేదని, కడెం కెనాల్ డామేజ్ అయితే స్వయంగా అప్పటి ఎమ్మెల్యేగా తాను మరమ్మత్తులు చేపించినట్లు వివరించారు.గూడెం ఎత్తిపోతల పనుల్లో అన్ని జిల్లాల్లో వాడినట్లుగా నాణ్యమైన పైపులనే వినియోగించినట్లు వివరించారు. అంతేకాకుండా వరిధాన్యం కొనుగోలులో అవకతవకలు జరిగాయని జడ్పీ సమావేశంలో తీర్మానం చేపించి, నేటికీ సీబీసీఐడీ విచారణ ఎందుకు జరగకుండా నీరు గారిపోతుందో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చెప్పాలని డిమాండ్ చేశారు.వరిధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల్లో అవినీతి అని ప్రజలను పక్క దోవ పట్టించింది ప్రేమ్ సాగర్ రావు కదా? అని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా కనీసం ఏ ఒక్క వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎందుకు ప్రారంభించలేదో చెప్పాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో నేరుగా 2 కిలోల చొప్పున రైతులను నుంచి దోచుకున్నారని విమర్శించారు. వరికి బోనస్ ఇస్తామని ప్రగాల్భాలు పలికిన తీరును రైతులు మర్చిపోరని గుర్తు చేశారు. ఎక్కడికక్కడ చెరువులు, కుంటలు, గుట్టలను మాయం చేస్తున్నదేవరో ప్రజలుగమనిస్తున్నారన్నారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కాకుండా ఏదో కింది స్థాయి కార్యకర్తలతో ప్రెస్ మీట్ పెట్టి తనపై బూతులు మాట్లాడించడం కాదని, దమ్ముంటే ఎమ్మెల్యేనే ప్రెస్ మీట్ పెట్టి నిజాలు మాట్లాడాలన్నారు. వినాయక నిమజ్జనం తర్వాత ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అవినీతి, అక్రమాల చిట్టా విప్పుతామన్నారు. ప్రతి పనికి ఏదో ఒక లబ్ధి లేకుండా ఎమ్మెల్యే ఏ పని చేయడం లేదని ఆరోపించారు. ఇప్పటికైన ప్రజలకు ప్రేమ్ సాగర్ రావు నిజాలను చెప్పాలని లేకపోతే బేషరతుగా క్షమాపణలు కోరాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టం జరిగితే అంచనా వేయకుండానే డిప్యూటీ సీఎం, వ్యవసాయశాఖ మంత్రి ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రిని ఎలా కలిశారో కూడా ఎమ్మెల్యేకు కనీస అవగాహన కూడా లేదని ఎద్దేవా చేశారు. పంట నష్టంపై ఒక అంచనాకు వచ్చాకే కేంద్ర మంత్రిని కలిసిన విషయం ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు తెలుసుకోవాలన్నారు.ఎమ్మెల్యే అవినీతి, అక్రమాల విషయంలో తన మాటలను వెనక్కి తీసుకుని మాకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



# నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి తరలిన గ్రామ పాలన అధికారులు

**మంచిర్యాల, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలనాధికారులకు నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి గ్రామ పాలన అధికారులు తరలి వెళ్లారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం 3 బస్సులను ఆదనపు కలెక్టర్ చంద్రయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల తహసిల్దారులు దిలీప్ కుమార్, శ్రీనివాసరావు దేశ్ పాండేలతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్లోని హైటెక్ సిటీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా గ్రామ పాలనా అధికారులకు నియామక ఉత్తర్వులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పాలనాధికారుల పోస్టింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి 124 మంది గ్రామ పాలనాధికారులు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి బస్సులో ఒక ఉపతహసిల్దార్, ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉంటారని తెలిపారు.




## కాగజ్నగర్ డీఎస్పీగా
# బాధ్యతలు చేపట్టిన వహీదుద్దీన్

**కాగజ్నగర్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

కాగజ్నగర్ డీఎస్పీగా శుక్రవారం వహీదుద్దీన్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో హైదరాబాద్లో రైల్వే అండ్ రోడ్ సేఫ్టీ విభాగంలో డీఎస్పీగా పనిచేసిన ఆయన, ఇప్పుడు కాగజ్నగర్కు బదిలీ అయ్యారు. ఇక్కడ డీఎస్పీగా పని చేసిన రామానుజం అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందారు.





# ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జన వేడుకలు

## సబ్ కలెక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** అత్యంత భక్తి పారవశ్యంతో బెల్లంపల్లి పట్టణ ప్రజలు వినాయక నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులపాటు నిర్వహించుకోగా శుక్రవారం నిమజ్జనం చేసేందుకై బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరువులో నిమజ్జనానికి తరలడంతో అధికార యంత్రాంగం నిమజ్జనానికై అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. శుక్రవారం రోజు వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో తరలిన వినాయక ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేలా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ పర్యవేక్షణలో ఏసీపి రవికుమార్ ఆధ్వర్యంలోని వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావుతో పాటు రూరల్ సీఐ హనోక్ లు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేలా వన్ టౌన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలను పటిష్టంగా అమలు చేశారు. నిమజ్జనానికే వినాయక విగ్రహాలు తరలి వెళ్లే మార్గంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేలా పోలీసు సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగించారు. పోచమ్మ చెరువు వద్ద గజ ఈత గాళ్ళ సహాయంతో వినాయక విగ్రహాలను క్రేన్ల సహాయంతో చెరువులో నిమజ్జనం చేసేందుకు చేసినఏర్పాట్లు అందర్నీ ఆకర్షించాయి. శుక్రవారం ఉదయం నుండే బారులు తీరిన గణనాథులు చెరువులో నిమజ్జనానికై తరలి వెళ్లే క్రమంలో మండప నిర్వహకులు సంబంధిత భక్తజనుల భక్తుల కోలాటాలు నృత్యాలు అందర్నీ అలరించాయి. నిమజ్జనం ఉత్సవాలను పర్యవేక్షించేందుకు సబ్ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ కమిషనర్ రమేష్‌తో పాటు తహసిల్దార్ కృష్ణ సిబ్బందిని ఏర్పాటు చేసి నిరంతరం అప్రమత్తం చేశారు.





# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

## బెల్లంపల్లి ఏసీపి ఎ.రవికుమార్

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** ప్రజలు కులమతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని బెల్లంపల్లి ఏసీపి రవికుమార్ వెల్లడించారు. శుక్రవారం రోజు మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా పట్టణంలోని మజీద్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసి పండగ శుభాకాంక్షలు ముస్లిం సోదరులకు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజును పురస్కరించుకొని ముస్లింలు మిలాద్ ఉన్ నబీ పండుగను జరుపుకుంటారని, శాంతి సేవ భావనలను ప్రవక్త ప్రపంచానికి సూచించాడని ఆయన చూపినమార్గంలో సామరస్య పూర్వకంగా ప్రజలందరి మన్నలలను పొందుతూ జీవనంసాగించాలని ఆకాంక్షించారు. ముస్లిం మత పెద్దలు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం కాంటా చౌరస్తా వద్ద మజీద్ సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమాజీమున్సిపల్ చైర్ పర్సన్ మతమారి సూరిబాబు, వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావుతో పాటు ఎస్ఐ కిరణ్ కుమార్ తోపాటు ముస్లిం మత పెద్దలు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వాగులపై ఐరన్ బ్రిడ్జిలను నిర్మించేందుకు ప్రతిపాదనలు

**ఉట్నూర్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** మండలంలో వాగులపై ఐరన్ బ్రిడ్జలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండలంలోని ఉమాపతి కుంట, దంతనపల్లి గ్రామాల్లో పర్యటించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను, వంతెనలను పరిశీలించారు. ఉమాపతి కుంటలో కన్నాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ జుగాది రావుని పరామర్శించారు. వర్షానికి పంటలు దెబ్బతిన్నయని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా భారీ వర్షాలకు నష్టపోయిన పంటలకి పరిహారం అందుతుందని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని దంతనపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని



పరామర్శించారు. మృతికి గల కారణాలు తీసుకున్నారు. అక్కడి నుండి నర్సాపూర్ జే గ్రామానికి వెళ్లే దారిని పరిశీలించారు. గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న వాగుల వద్ద ఐరన్ బ్రిడ్జి నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం




**మందమర్రి, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** వస్తు సేవా పన్నుపై సంస్కరణలు తీసుకువచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్ మాట్లాడుతూ, పేద మధ్య తరగతి కుటుంబాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోడీ సంస్కరణలు తీసుకొచ్చారని మేలు చేశారన్నారు. మోడీ ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాల ప్రభుత్వమని వారి సంక్షేమం కోసం అనుక్షణం పాటు పడుతున్నారన్నారు. సీనియర్ నాయకులు డివి దీక్షితులు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి సత్యంబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం సమీపంలోని గోదావరి వంతెన వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఇందారం పంచాయతీ సెక్రటరీ సుమన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, తదనగుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్య శాఖ, పోలీస్, రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని, భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులే ప్రధానకారణం

**కాసిపేట, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులే ప్రధాన కారణమని ఎంఈవో ముక్తవరం వెంకటేశ్వర స్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ డీఏవీ పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్, దేవాపూర్ ఓరియంట్ గోల్డ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మెక్రో క్యాబినెట్ పీఎసీ ఫోరం చైర్పర్సన్ గొంది వెంకటరమణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు సన్మార్గంలో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని అన్నారు. లయన్స్ క్లబ్ పీఎస్ ఫోరం చైర్పర్సన్ గొంది వెంకటరమణ మాట్లాడారు. టీచర్ వ్యవస్థ లేకుంటే అసలు ఏ వ్యవస్థ లేదన్నారు. అనంతరం లయన్స్ క్లబ్‌కు సేవలు అందించిన కాసిపేట మండల జర్నలిస్టులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో డీఏవీ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మడావి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఊటూరి



సాయి కుమార్, కోశాధికారి నిఖిల్ రెడ్డి, ప్రసాద్, నామసాని రాజు, మాజీ సర్పంచ్ మడావి విజయ లక్ష్మీ, కుష్బూ దేవి, సునీతా దేవి, డీఏవీ స్కూల్ ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవితను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
విద్యార్థుల భవితను తీర్చిదిద్దేది, సమాజాన్ని సన్మార్గంలో దిక్సూచిలా నడిపించేది ఉపాధ్యాయుడేనని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కర్ణాగౌడ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకుని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో శుక్రవారం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణమవుతుందని, నిర్మించేది ఉపాధ్యాయుడేనని సమాజంలో కనిపించే ప్రతి సమస్యపై ఉపాధ్యాయులే స్పందిస్తేనే పరిష్కారమవుతాయని అన్నారు. గురువులు నేర్పిన విద్యతోనే తాము ఈ స్థాయికి చేరామని అన్నారు. అనంతరం అధ్యాపకులు సునీల్‌కుమార్, తుకారాం, సంతోషిణి, వినేష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షుడు రమేష్, సభ్యులు లింగయ్య, మధుసూదన్‌గౌడ్, గౌరక్క, పద్మ, వరలక్ష్మి, రామారావు, వెంకటేశ్వర్లు, వెంకన్న, శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జూర :** మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే విద్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు పాఠాలు బోధించారు.



**జైనూర్ :** మండల వ్యాప్తంగా ఎంపీపీఎస్, యూపీఎస్, ఆశ్రమోన్నత పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. జైనూర్ హెచ్‌ఎం పార్వతీబాయి, ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు, వందశాతం మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.



## కిష్టాపూర్ ఉపాధ్యాయుడికి
## రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు

**జన్నారం, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని కిష్టాపూర్ జడ్పీ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు దాముఖ కమలాకర్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు అందు కున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైద రాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ ఉన్న తాధికారుల నుండి ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. విద్యారంగంలో ఆయన విశేష కృషికి గాను ప్రభుత్వం ఈ అవార్డును అందజేసింది. ఆయనను పలువురు అభినందించారు.

## పంటలను పరిశీలించిన
## వ్యవసాయ అధికారులు



**జన్నారం, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు శుక్రవారం పరిశీలించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు మామిడి కృష్ణ, మండల వ్యవసాయ అధికారి సంగీత రైతుల పొలాల్లో పర్యటించి, నష్టాన్ని అంచనా వేశారు. భారీ వర్షాల నేపథ్యంలో యూరియా వాడకం ఖర్చుతో కూడుకున్నదని, దానికి బదులుగా నానో యూరియా ను ఉపయోగించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న యువకులు



**నిర్మల్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని గాజులపేటకు చెందిన ఎంఏ మాలిక్, తౌహిద్ లు నిజాయితీని చాటుకున్నారు. శుక్రవారం సాయంత్రం బయలు బజార్ లో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వారికి ఐఫోన్ ప్రో 14 లభించింది. అది ద్యాగవాడ కు చెందిన సుధా చరణ్ కు చెందినదిగా తెలుసుకొని, ఏఎస్పీ రాజేష్ మీనా ఆధ్వర్యంలో బాధితుడికి అందజేశారు. మహమ్మద్ ఆరిఫ్‌ను ఏఎస్పీ వారిని అభినందించారు.

## ఆదిలాబాద్‌లో భారీ వర్షం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో ప్రజలు విభిన్న వాతావరణంతో ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం ఉదయం ఎండ వేడిమి ఎక్కువగా ఉండగా, సాయంత్రం ఉరుములు, మెరుపులతో పట్టణంలోని పలు ప్రాంతా ల్లో భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయం కావ డంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## గణేష్ లడ్డూని వేలంలో
## దక్కించుకున్న ముస్లిం సోదరులు



**కాసిపేట, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో శుక్రవారం వినాయక మండపాల వద్ద నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాటలో పాట పాడి ముస్లిం సోదరులు లడ్డూలను వేలం పాటలో దక్కించుకున్నారు. దేవాపూర్ పాత అంగడిబజార్ వద్దలోని బాల గణేష్ మండపం వద్ద ఎండీ షబీర్ రూ. 8,500లకు దక్కించుకోగా స్వచ్ఛందంగా రూ. 10,000 ప్రకటించారు. మరో మండపం వద్ద ఎండీ ఇమ్రాన్ రూ. 6,500లకు వేలం పాట పాడి లడ్డూను దక్కించుకోగా స్వచ్ఛందంగా రూ. 8000 ఇస్తామని ప్రకటించారు. ఇక్కడ ఇంకో ప్రత్యేక ఉంది. వినాయక కొలువు దీరిన సమయంలో ఇక్కడ లడ్డూని ఎండీ ఖదీర్ 6 కిలోల లడ్డూను తయారు చేయించారు. మరో చోట షబీర్ 5 కిలోల లడ్డూ చేయించారు. గణేష్ దేవుడిని అంటే మాకు ఇష్టమని, నమ్మకం ఉందని, ఇక్కడ ముస్లిం, హిందువులు అన్నదమ్ముల్లా కలిసి ఉంటామని వారు స్పష్టం చేశారు.

## డబుల్ బెడ్‌రూం కాలనీలో
## చేతి పంపు ఏర్పాటు

**నిర్మల్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ శివారులో గల నాగనైపేట్ డబుల్ బెడ్‌రూం కాలనీలో శుక్రవారం చేతి పంపును ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డిఈ హరిభవన్‌ల ఆధ్వర్యంలో నాగ నాయిపేట్ డబల్ బెడ్రూంలో రెండు చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగింది అని కాలనీవాసులు తెలిపారు. దాదాపు ఇక్కడ మొత్తం 40 డబుల్ బెడ్‌రూంలు ఉండగా, 400 కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నాయి. ప్రతి బోర్ బావి దగ్గర చేతి పంపును బిగించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. మున్సిపల్ నుండి వచ్చే మంచినీరు ఎప్పుడైనా రానప్పుడు ఈ చేతి పంపులు బాగా ఉపయోగప డతాయన్నారు. కాలనీవాసులు చేతి పంపు నుండి వచ్చిన నీటిని వినియోగించుకుంటున్నారు. చేతి పంపు ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.





## కొమురయ్య సేవలు చిరస్మరణీయం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
ఏఐటీయూసీ అగ్ర నేత దివంగత మనుబోతుల కొమురయ్య సేవలు చిరస్మరణీయమని ఆ యూనియన్ రెండు బ్రాంచీల ఇన్చార్జి చిప్ప నరసయ్య అన్నారు. శాంతిఖని గనిలో శుక్రవారం సింగరేణి కాలరీస్ వర్కర్ యూనియన్ మాజీ జనరల్ సెక్రటరీ మనుబోతుల కొమరయ్య 29వ వర్ధంతి సంతాప సభ నిర్వహించారు. శాంతిఖని గని అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మంతెన రమేష్ అధ్యక్షతన జరిగిన కొమురయ్య వర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రెండు బ్రాంచ్ ల ఇంచార్జి సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య హా జరై మాట్లాడారు. కొమురయ్య కార్మికులకు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. సింగరేణి కార్మికులకు పెన్షన్, ఇతర హక్కులు సాధించి పెట్టినవి వివ రించారు. కార్యక్రమంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, రాజ లింగ్, రమేష్, రవి, మైన్స్ కమిటీ సభ్యులు, ప్రశాం తం, సంతోష్ కుమార్, రాజేష్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా మనుబోతుల కొమురయ్య వర్ధంతి వేడుకలు



**మందమర్రి, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
దివంగత సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతి వేడుకలు ఏరియాలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏరియాలోని కేకే 5 కేకే ఓసిపి ఏరియా వర్క్ షాప్ లతో పాటు గనులు డిపార్ట్మెంట్లలో శుక్రవారం మనుబోతుల కొమురయ్య వర్ధంతి వేడుకలను కార్మికుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయుసీ నాయకులు సలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్ లు కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఖమ్మం జిల్లా ఇల్లందులో బొగ్గు గని కార్మిక కుటుంబంలో 1928 జూన్ 12న జన్మించిన కొమరయ్య ఇల్లందులో ప్రాథమిక విద్యను అభ్యసించి స్కూల్ ఫైనల్ చదివే రోజుల్లో కార్మికోద్యమాలకు ఆకర్షితుడై చదువుకు స్వస్తి చెప్పి దేవూరి శేషగిరిరావు స్ఫూర్తితో కార్మిక పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారని వారు అన్నారు. 1940లో కొత్తగూడెం మెయిన్ వర్క్ షాప్‌లో టర్నర్‌గా సింగరేణి ఉద్యోగంలో చేరి కార్మిక వర్గ పోరాటాలను నిర్మించి ముందుకు సాగారు. ఎన్నో అవరోధాలు నిర్బంధాలు ఎదురైనప్పటికీ మడమ తిప్పకుండా కార్మిక వర్గ ప్రయోజనాలపై సమరం చేస్తూ, సింగరేణిలో కార్మిక సంఘం నిర్మించి కార్మికులందరిని ఒకే గొడుగు కిందికి తీసుకురావాలనే సంకల్పంతో 1942 మే 1న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ స్థాపించి కార్మిక వర్గ శ్రేయస్సుకు నిరంతరం కృషి చేశారన్నారు. వేజ్ బోర్డు శాశ్వత సభ్యునిగా కోల్ ఇండియాలో లేని అనేక హక్కులను సింగరేణి కార్మికులకు సాధించి పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సింగరేణి కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్, పెన్షన్ స్కీంతో పాటు సింగరేణిని బిఐఎఫ్ఆర్ పరిధి నుండి కాపాడడంతో పాటు కార్మికుల హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మికుల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని, సింగరేణి ఉన్నన్ని రోజులు కొమురయ్య పేరు సంస్థలో చిర స్థాయిగా కార్మికుల మదిలో నిలిచిపోతుందని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు కంది శ్రీనివాస్, సోమిశెట్టి రాజేశం, పెద్ద పెల్లి బానయ్య, రాజేశ్వరరావు, ముల్లలపెల్లి వెంకటేశ్వర్లు, గోపతి సత్యనారాయణ, సివి రమణ, సాధనవేణి ప్రభాకర్, పిట్ కార్యదర్శులు మర్రి కుమారస్వామి, ప్రేమ్ లాల్, పారిపెల్లి రాజేశం,కలవల శ్రీనివాస్, ఓదెలు, నాయకులు కన్నం వేణు, రాజేశ్ కుమార్ యాదవ్, కొండయ్య, కాసం సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్, రాజేందర్, సదానందం, లక్ష్మణ్, విక్రమ్ సింగ్, హేమ చందు, కోటయ్య, మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.



### సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు

## బెల్లపల్లి అర్చకుడి ఆశీర్వనం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ పురోహితుడు శ్రీనివాస్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దంపతులను ఆశీర్వదిస్తున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బెల్లంపల్లి మండలం పెద్దబూద గ్రామానికి చెందిన శ్రీనివాస్ హైదరాబాద్‌లో సీఎం దంపతులకు ఆశీర్వ చనాలు ఇస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఏదీ ఎమైనప్ప టికీ బెల్లంపల్లికి చెందిన అర్చకుడు శ్రీనివాస్ సీఎం దంపతులకు ఆశీర్వచనాలు ఇవ్వడం పట్ల బెల్లంపల్లి పురోహితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే అర్చకుడు శ్రీనివాస్ గతకొంత కాలంగా హైదరాబాద్ లోనే ఉంటూ అక్కడే పౌరోహితం చేస్తున్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

## వేగవంతం చేయాలి



**ఖానాపూర్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** ఖానాపూర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఖానాపూర్ ఎంపీడీవో సిహెచ్ రత్నాకర్ రావు, తాహసీల్దార్ సుజాతా రెడ్డిలు సూచించారు. శు క్రవారం మండలంలోని గ్రామపంచాయతీల క్లస్టర్ స్థాయి సమావేశం నిర్వహించారు. దీనిలో రాజుర, సింగపూర్, దాసి నాయక్ తండ, చందు నాయక్ తండా, బావా పూర్ ఆర్, గ్రామాల నుంచి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**మందమర్రి, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** వస్తు సేవా పన్నుపై సంస్కరణలు తీసుకువచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు శుక్రవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శనిగారపు శ్రీనివాస్, కార్యదర్శి దుర్గం సత్యం బాబు, శ్రీనివాస్, కొంతం రాజు, గాదే రాములు, దాసరి నర్సింగ్, జక్కుల మహేష్, కళ్యాణం శ్రీనివాస్, అయిందల రవీందర్, రమేష్, భాస్కర్, మురళి, వేణు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వీరే




**మంచిర్యాల, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా నుంచి 58 మందిని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య శుక్రవారం వెల్లడించారు. మండమారి సుజాత (జడ్పీహెచ్‌ఎస్ బాలికలు, బెల్లంపల్లి), పీ మహేశ్వర్ రెడ్డి (జడ్పీహెచ్‌ఎస్ తాళ్లగురిజాల), ఎం ఉమాకాంత్ (జడ్పీహెచ్‌ఎస్ బెల్లంపల్లి 2 ఇంక్లయిన్), ఆర్.సంతోష రాణి (ఎంపీపీఎస్ బెల్లంపల్లి), ఎంబడి జ్యోతి (కేజీబీవీ భీమారం), ఆర్.రేఖ (ఎంపీపీఎస్ వీగాం), డీ.మహేశ్వరి (ఎంపీపీఎస్ కొత్తగూడ–కే), ఎం.దత్త కుమార్ (జడ్పీహెచ్‌ఎస్ పొక్కూర్), తోకల శ్రీధర్ (ఎంపీపీఎస్ కాచనపల్లి), కుసుమ అరుణ కుమారి (ఎంపీపీఎస్ పాగెపల్లి), పీ.లచ్చన్న (జడ్పీహెచ్‌ఎస్ దండేపల్లి), పీ.రామ రాజు (ఎంపీపీఎస్ తాళ్లపేట), కే.లావణ్య (ఎంపీపీఎస్ ద్వారక), టీ రాజమౌళి (జడ్పీహెచ్‌ఎస్ వెల్గనూర్), ఎస్.ఆనంద్ రావు (జడ్పీహెచ్‌ఎస్ దొనబండ), కే.సుజాత (ఎంపీపీఎస్ గుడిపేట), ఎల్.సుధారాణి (ఎంపీపీఎస్ కర్ణమామిడి), కే.రామకృష్ణ (జడ్పీహెచ్‌ఎస్ కుందారం), సాంబారి హైమావతి (ఎంపీపీఎస్ ముదిగుంట), గుండ రాజన్న (జడ్పీహెచ్‌ఎస్ కిష్టాపూర్) లు ఎంపికయ్యారు. వీరితో పాటు రంగు విద్యాసాగర్ (జడ్పీహెచ్‌ఎస్ బాదంపల్లి), ములుకల్ల తిరుపతి (జడ్పీహెచ్‌ఎస్ కలమడుగు), కస్తూరి శ్రీనాథ్ (ఎంపీపీఎస్ పొన్కల్ జైపూర్), ఏ తిరుపతి (ఎంపీపీఎస్ జజ్జిరవెల్లి), ఎం రాజేశ్వరి (జడ్పీహెచ్‌ఎస్ జన్నాపూర్), గంగిపల్లి రాజేశం (జడ్పీహెచ్‌ఎస్ ధర్మరావుపేట), బీ పుష్పలత (జడ్పీహెచ్‌ఎస్ ముత్యంపేట), ఈ.హరిత (కేజీబీవీ కోటపల్లి), పీ శ్రీనివాస్(జడ్పీహెచ్‌ఎస్ దేవులవాడ), వై యమునామూర్తి (జడ్పీహెచ్‌ఎస్ ఇటిక్యాల), సీహెచ్ సతీష్ (జడ్పీహెచ్‌ఎస్ జెండా వెంకటాపూర్), బీ గిరిధర్ (ఎంపీపీఎస్ దౌడపల్లి), డీ సరిత (టీజీఎంఎస్ మంచిర్యాల), కే.సంగీత (జీపీఎస్ ఏసీసీ మంచిర్యాల), బీ.కుమార స్వామీ (జీపీఎస్ స్టేషన్ రోడ్), నిపుంగే ప్రవీణ్ (ఎంపీయూపీఎస్ మామిడిగట్టు), బీ.జగన్మోహన్ రావు (జడ్పీహెచ్‌ఎస్ బాలుర మందమర్రి), జయప్రద (ఎంపీపీఎస్ సీతారాంపల్లి), ప్రభాకర్ (ఎంపీపీఎస్ తీగల్ పహాడ్), రాంపల్లి పద్మజ (కేజీబీవీ నెన్నెల), ఎన్.రాము (జడ్పీహెచ్‌ఎస్ నెన్నెల), ఏ.సాంబమూర్తి (జడ్పీహెచ్‌ఎస్ అచ్చులాపూర్), కే.ఖాగపతి (ఎంపీపీఎస్ అశోక్ నగర్ తాండూరు), రంగు కృష్ణ (జడ్పీహెచ్‌ఎస్ తాండూరు), గుంట అశోక్ (జడ్పీహెచ్‌ఎస్ వేమనపల్లి), అడిచెర్ల స్రవంతి (ఎంపీపీఎస్ నీల్వాయి)లు ఉన్నారు. ప్రైవేటు పాఠశాలల నుంచి జార్జ్ (కేరళ స్కూల్, నస్పూర్), ఈ సమ్మి రెడ్డి (బట్టర్ ఫ్లైస్ స్కూల్, మందమర్రి), శహనాజ్ బేగం (గ్రేస్ లిటిల్ ఫ్లవర్ స్కూల్, మంచిర్యాల), వీ శ్యాం కుమార్ (గ్రేస్ లిటిల్ ఫ్లవర్ స్కూల్, మందమర్రి), డీ రామకృష్ణ (మథర్స్ ఫ్రైడ్ స్కూల్, నస్పూర్), కే ప్రమీళ (రేడియంట్ హై స్కూల్, నస్పూర్), జీ హిందుమతి (ఎస్టీ మ్యారీస్ హైస్కూల్, బెల్లంపల్లి), మంజు శ్రీ (ఎస్టీ ఆంటోనీస్ హైస్కూల్, బెల్లంపల్లి), బీ పద్మ (ప్రగతి విద్యానికేతన్, దండేపల్లి), కొట్టె శ్రీధర్ (కాకతీయ హై స్కూల్, దండేపల్లి), మద్దుల శ్రీమతి (మథర్ థెరిస్సా స్కూల్, దండేపల్లి)తో పాటు ఏ సాగర్ (ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల, లక్షెట్టిపేట) లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరంతా కలెక్టరేట్ లో అవార్డులు అందుకున్నారు.

## కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి



**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు నుండి వెలువడే కాలుష్యంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని ఆరోపిస్తూ శుక్రవారం పట్టణ ప్రజలు ఎస్ పి ఎం గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాక్టరీ నుండి వెలువడే కెమికల్ పొగ వల్ల తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పొగతో పాటు దుర్గంధమైన వాసన రావడంతో శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని ఆరోపించారు. పెద్ద ఎత్తున కాలుష్యం వెలబడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుండా చూస్తూ ఉంటున్నారని విమర్శించారు. గేటు ఎదుట ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న ఫ్యాక్టరీ ప్రతిని ధులు అక్కడికి చేరుకొని ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కాలుష్యం వెలువడకుండా చర్యలు తీసుకుం టామని హామీ ఇవ్వడంతో ప్రజలు ఆందోళన విరమించారు.

## ఆందోళన కార్యక్రమాలకు సెక్యూరిటీ సిబ్బంది కలిసి రావాలి



**మందమర్రి, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలకు ఏరియాలోని సెక్యూరిటీ సిబ్బంది కలిసి రావాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ నాగరాజు గోపాల్ బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్‌లు కోరారు. శుక్రవారం ఏరియాలోని ఎస్అండ్ పిసి కార్యాలయంలో సెక్యూరిటీ సిబ్బందిని కలిసి వారితో మాట్లాడారు. సెక్యూరిటీ సిబ్బందికి సమయం దాటినప్పటికి యూనిఫామ్ క్లాత్, బూట్లు ఇవ్వలేదని, గనులపై గస్తి నిర్వహిస్తున్న సమయంలో చెట్ల పొదల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని వాటిని తొలగించాలని, రాత్రి షిఫ్టు విధులు నిర్వహించే గార్డులకు టార్చ్ లైట్ ఇవ్వాలని, చెక్ పోస్టులలో కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లి రామకృష్ణాపూర్ వారికి గతంలో మాదిరి పరేడ్ అక్కడే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. చెక్ పోస్టులన్నింటిలో వర్షానికి ఇబ్బంది లేకుండా మరమ్మత్తులు చేయాలని, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి పరేడ్ అలవెన్స్ లేనందున వారి యొక్క పర్చేస్ ఆర్డర్లలో పరేడ్ అలవెన్స్ ఇచ్చేలా మార్పులు చేయాలన్నారు. సెక్యూరిటీ సిబ్బంది యూనిఫామ్ ధరించకుంటే ఇబ్బంది పెట్టే యాజమాన్యం సమయానికి ఇవ్వాల్సిన యూనిఫామ్, బూట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సరైనది కాదని, సెక్యూరిటీ సిబ్బంది తగ్గుతున్నందున కొత్తగా వస్తున్న యువతి యువకులతో రిక్రూట్మెంట్ చేసి సంస్థ ఆస్తులను కాపాడాలని, క్యాడర్ స్కీము ను కొలిండియాలో మాదిరి మార్చాలని, రిటైర్మెంట్ సమయంలో వస్తున్న జమేదార్, ఇన్స్పెక్టర్ ప్రమోషన్ల వలన వేరే ఏరియాకు వెళ్లడం ఇబ్బంది కలుగుతున్నందున ఎక్కడివారికి అక్కడే ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఈనెల 11,12 న చేపట్టనున్న సొంతింటి కళ కావాలా... సింగరేణి క్వాటర్ కావాలా... అనే అంశంపై సిఐటియు ఆధ్వర్యంలో జరగనున్న పోలింగ్ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీనియర్ ఇన్స్ పెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ బాసబోయిన కుమారస్వామి సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రశాంత వాతావరణంలో

## నిమజ్జనం జరగాలి

**దండేపల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** గణేష్ నిమజ్జన ఉత్సవాల్లో ఎటు వంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావ రణంలో ప్రతి ఒక్కరూ నిమజ్జన వేడుకలను నిర్వహించుకోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. శుక్రవారం దండేపల్లి మండలం గూడెం గోదావరినది వద్ద నిమజ్జన చేసే ప్రదేశంను, ఏర్పాటులను పోలీసు సిబ్బందితో కలిసి పరిశీలిం చారు. డీసీపీ మాట్లాడుతూ నిర్వాహకులు ఎవ రిని నదిలోకి వెళ్లకుండా భారీ క్రేన్‌ల సాయంతో విగ్రహాలను నిమజ్జనం చేసేలా తగ్గిన ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జర గకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డీసీపీ వె ల్లడించారు. అనంతరం పోలీసు సిబ్బందితో గోదావరి తీరం వద్ద ఏర్పాటు తీ రుపై ఆరా తీశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్ర త్యేక చర్యలు తీసుకోవాలన్నారు. డీసీపీ వెంట మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ లక్షెట్టిపేట సీఐ రమణామూర్తి, దండేపల్లి, లక్షెట్టిపేట ఎస్సైలు తహసినోద్దీన్, సురేష్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, పోలీసులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాకు హైకోర్టు న్యాయమూర్తి రాక

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సుజన శుక్రవారం అదిలాబాద్ రాక సందర్భంగా పెన్‌గంగ గెస్ట్ హౌస్‌లో జిల్లా సెషన్స్ జడ్జి ప్రభాకర రావు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు మర్యాద పూర్వకంగా కలిసి, పలు విషయాలపై చర్చించారు.






# బీహార్‌లో పాగ వేసేందుకు ఎన్నికల్లో బీజేపీ కుట్ర

## ఓట్ల గల్లంతుపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సెమినార్ - సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
బీహార్ ఎన్నికల్లో ఎలాగైన గెలవాలనే కుట్రతో బీజేపీ ఆ రాష్ట్రంలోని 65 లక్షల ఓటర్లను తొలగించిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ ఆరోపించారు. దీనిపై పెద్ద ఎత్తున పోరాటం జరగడంతో పాటు సుప్రీం కోర్టులో పిల్ వేయడంతో తొలగించిన ఓటరు జాబితాను మళ్లీ ప్రదర్శించాలని కోర్టు ఆదేశించిందన్నారు. శుక్రవారం బాశెట్టి మాదవరావు స్మారక కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో బీహార్ లో ఓట్ల గల్లంతు.. ప్రజాస్వామికవాదుల కర్తవ్యం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఇందులో ఆయన పాల్గొని బీహార్ లో ఓట్ల తొలగింపు ఏ విధంగా జరిగింది.. సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తీరును వివరించారు.

**ఓటును హక్కును రక్షించేందుకు పోరాడాలి...**
భారత ఎన్నికల కమిషన్ భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 322 ద్వారా 1950 లో ఒక స్వాతంత్ర రాజ్యాంగ సంస్థగా ఏర్పడిందని దర్శనాల మల్లేష్ అన్నారు. ఎన్నికలను నిష్పాక్షికంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం కోసం ఏర్పడిన సంస్థ 18 సంవత్సరాలు నిండిన భారత దేశ పౌరులందరికీ ఓటు హక్కును కలిపించాల్సిన బాధ్యత కలిగిన సంస్థ అలాంటి ఈ సంస్థ నేడు బీజేపీ బీ టీం గా మారి ప్రతిపక్ష మద్దతు దారుల ఓట్లను కొల్లగొట్టే పని చేయడం విచారకరం అన్నారు. బీహార్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) పేరుతో 65 లక్షల మంది ఓట్లను తొలగించిందని అన్నారు. పౌరులు, ప్రతిపక్షాలు పోరాటం చేసిన ఫలితంగా సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని, తిరిగీ అర్హులైన పౌరులందరికీ ఓటు హక్కును కల్పించే చర్యలు చేపట్టిందన్నారు. ప్రజస్వామ్యాన్ని ఎన్నికల కమిషన్ ఖూనీ చేసిందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి భారత రాజ్యాంగం కల్పించిన ఓటును రక్షించుకోవడానికి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పోరాడాలని పిలుపునిచ్చారు.

**కుట్రలు పన్నుతున్న బీజేపీ...**
బీహార్ ఎన్నికల్లో బీజేపీ తన పగను వేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ఈ క్రమంలో జనదళ్ పార్టీకి అనుకూలంగా ఉన్న 65 లక్షలఓట్లను తొలగించిందన్నారు. బీజేపీకి తొత్తుగా ఎన్నికల సంఘం కూడా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. అక్కడి ప్రజలు ఓట్ల తొలగిపుపై ఉద్యమించడంతో ప్రతిపక్షాలు వారికి మద్దతుగా నిలవడంతో పాటు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారన్నారు. సుప్రీం కోర్టు ఓటు హక్కు ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు దాన్ని ఎవరు తొలగించలేరని పేర్కొందన్నారు. తొలగించిన వారిని పునరిస్తు జాబితాను ప్రదర్శించాలన్నారు. తొలగింపు కారణాలను స్పష్టంగా తెలియజేయాలని ఆదేశాలు చేసిందన్నారు. ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కును కాపాడుకునేల ప్రజాస్వామికవాదులు సంఘటితంగా పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్.మంజుల, ఆర్ సురేందర్, నెల్ల స్వామి, ఎం.గంగన్న, నాయకులు బొజ్జ గంగారాం, కోట్నక్ సాకారం, అగ్గిమల్ల స్వామి, అరవింద్ పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి గణనాథులు

## గూడెం గోదావరి నదిలో వినాయకుల నిమజ్జనోత్సవం
## గ్రామాల్లో ఉత్సహంగా శోభాయాత్రలు

**మంచిర్యాల, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
నవరాత్రులు పూజలందుకున్న గణనాథులు వారం నిర్వహించిన నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగింది. నస్పూర్ ఏరియాలో దాదాపు 154 గణపతి మండపాలు ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు ఆయా ప్రాంతాల్లో భక్తుల సందడితో పూజ లందుకున్న గణపయ్యలు నిమజ్జనానికి పయణ మ య్యారు. సీసీసీ కార్నర్ వద్ద హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిమజ్జనానికి వెళుతున్న గణపయ్యకు స్వాగతం పలికారు. అనంతరం గణనాథులు గోదావరి నదికి నిమజ్జనం కోసం తరలివెళ్లాయి. నిమజ్జన శోభా యాత్ర సందర్భంగా నస్పూర్ ఎస్సై ఉపేందర్‌రావు ఆ ధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**దండేపల్లి :** మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం అట్టహాసంగా సాగింది. గణనాథులు శుక్రవారం గంగమ్మ ఒడికి చేరాడు. ఊరురా గణనా థులను శోభాయాత్రగా తీసుకెళ్లి గూడెం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. వేడుకలను దండేపల్లి ఎం పీడీవో ప్రసాద్, డీటీ మాధవి, లక్షెట్టిపేట సీఐ రమ ణామూర్తి, ఎస్సైలు తహసినోద్దీన్, గోపతి సురేష్, ఎం పీవో రామ్‌ప్రసాద్, పర్యవేక్షించారు.

**మందమర్రి :** మండలంలో వినాయక నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయక విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గోదావరి నదిలో గణనాథులను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**కాసిపేట :** తొమ్మిది రోజుల పాటు పూజలందు కున్న గణపతి ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. సోమగూడెం, దుబ్బగూడెం, కాసిపేట, ముత్యంపల్లి, దే వాపూర్, మల్కేలపల్లి, ధర్మారావుపేట గ్రామాల్లో గణే ష్‌నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. గణనాథుని శోభా యాత్రను ఆట పాటలతో నిర్వహించి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. కాసిపేట, దేవాపూర్ పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

**భీమారం :** మండలంలో వినాయక నిమజ్జన వే డుకలు శు క్రవారం ఘనంగా జరిగాయి. మండల కేం ద్రంలో బస్టాండ్ మీదుగా శోభాయాత్ర కొనసాగింది. వినాయక మండపాల వద్ద లడ్డు వేలం పాటలను ని ర్వహించారు. భీమారం ఎస్ఐ శ్వేత ఆధ్వర్యంలో పో లీసులు బందోబస్తు నిర్వహించారు.

**బెల్లంపల్లి:** పట్టణంతోపాటు మండలంలో శుక్రవారం వినాయక విగ్రహాలకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. పురవీధుల్లో శోభయాత్ర నిర్వహించారు. భక్తులు శోభయాత్రలో నృత్యాలు చేశారు. అనంతరం విగ్రహాలను పోచమ్మ చెరువు వద్దకు తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. బెల్లం పల్లి ఏసీపీ రవి కుమార్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ లోని పోలీసులతో పాటు ఏఆర్ సిబ్బంది భారీ బందో బస్తు నిర్వహించారు. మందమర్రి పట్టణంలో శుక్రవారం నిమ జ్జనం సందర్భంగా గణనాధుల శోభాయాత్రను భక్తు లు ఘనంగా నిర్వహించారు. గణనాథులకు ఉద్వాసన పూజలు నిర్వహించారు. హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రహదారి వద్ద వేదికను ఏర్పా టు చేశారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఆయన సతీమణి నల్లాల భాగ్యలక్ష్మీ శోభాయాత్రలో పాల్గొ న్నారు. మందమర్రి సీఐ



శశిధర్‌రెడ్డి వినాయకునికి కొ బ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. గణనాథులను మండపాల నిర్వహకులు నిమజ్జనం చేశారు. సీఐ శశి ధర్, ఎస్ఐ రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో పోలీసులు బం దోబస్తు నిర్వహించారు. హిందూ ఉత్సవ కమిటీ స భ్యులు సూరిబాబు, సుదర్శన్ పాల్గొన్నారు.

**కన్నెపల్లి :** మండపాల్లో ప్రతిష్టించిన గణనా థులకు ఉద్వాసన పూజలు చేసి గ్రామాల్లో శోభా యాత్ర నిర్వహించారు. అనంతరం స్థానిక చెరు వుల్లో నిమజ్జనం చేశారు. ఎస్ఐ భాస్కర్‌రావు ఆధ్వ ర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**లక్షెట్టిపేట:** పట్టణంలో వినాయకుడి నిమజ్జన వేడుకలు శోభాయమానంగా జరిగాయి. భక్తిశ్రద్ధల తో గణనాథులను ఊరేగించి నిమజ్జనం చేశారు.

**జైపూర్ :** మండలంలోని ఆయా గ్రామాల్లో శు క్రవారం వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వ హించారు. వినాయక విగ్రహాలతో గ్రామాల్లో శోభా యాత్ర నిర్వహించారు. అనంతరం ఇందారం గోదా వరి నదిలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



# నేడు జడ్పీటీసీ, ఎంపీటీసీ ముసాయిదా ఓటరు జాబితా

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
జిల్లా పరిషత్, ప్రాదేశిక నియోజకవర్గం, మండల ప్రాదేశిక నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించి వాటిపై అభ్యంతరాలు స్వీకరించి, తుది జాబితా ప్రచురణకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జడ్పీ సీఈవోలు ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సంబందించిన ముసాయిదా ఓటరు జాబితాతో పాటు, పోలింగ్ స్టేషన్ల జాబితాలను జడ్పీ, మండల పరిషత్తులో ప్రచురించాలని ఆదేశాలు అందాయి. మంగళవారం జిల్లాస్థాయి, మండలస్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని ఎన్నికల సంఘం సూచించింది. వాటిపై అభ్యంతరాలుంటే ఈనెల 8న లిఖిత పూర్వకంగా దరఖాస్తుకు అవకాశం కల్పించారు. 9లోగా పరిష్కరించి, 10నతుది జాబితా ప్రచురించాలని ఎస్ఈసీ ఆదేశించింది.

**జిల్లాలోని 15 మండలాల పరిధిలో..**
జిల్లాలోని 15 మండలాల్లో 15 జడ్పీటీసీ, 127 ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేశారు. ఒక్కో ఎంపీటీసీ పరిధిలో జనాభా ప్రకారం రెండు, మూడు జీపీలు వచ్చే విధంగా ప్రణాళికలు రుపొందించారు. జిల్లాలో రెండు విడతల్లో ఎన్నికల నిర్వహణకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. మొదటి విడతలో కాగజ్‌నగర్ డివిజన్‌లో ఏడు మండలాలతో పాటు ఆసిఫాబాద్ డివిజన్‌లోని రెబ్బెన, రెండో విడతలో ఆసిఫాబాద్ డివిజన్‌లోని మిగతా ఏడు మండలాల్లో ఎన్నికలు నిర్వహించేలా ప్రతిపాధించారు. జిల్లాలో 3,53,904 మంది ఓటర్లు ఉన్నారు. 15 జడ్పీటీసీ స్థానాలు, 127 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 693 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. కాగా జడ్పీ, మండల పరిషత్‌ల కాలపరిమితి గతేడాది జూలై 5తో ముగిసింది. 13 నెలలుగా జిల్లా పరిషత్‌లకు కలెక్టర్లు ప్రత్యేకాధికా రులుగా, మండల పరిషత్‌లకు జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేకాధికారులుగా వ్యవహరిస్తు న్నారు. గ్రామాల్లో తాగు నీటి సరఫరా, రోడ్లు, వంతెనలు, ఎస్సీ సబ్‌ప్లాన్, దళితవాడల అభివృద్ధి పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మూత్రశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు వచ్చేవి.

# గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు



**నిర్మల్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేం దుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. దీంట్లో భాగంగా జిల్లా ఎస్పీ శోభాయాత్ర వెళ్ళే మార్గాన్ని, పర్యవేక్షించారు.పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద,నిమజ్జన ఘాట్‌ల వద్ద 180 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నేరుగా కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడం జరిగింది. ప్రతి కదలికపై డేగ కన్ను వేసి పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. మొత్తం 508 మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయగా, ఇందులో జిల్లా ఎస్పీ తో పాటు, ఒక అడిషనల్ ఎస్పీ, ఇద్దరు ఏ ఎస్పీ లు,11 మంది ఇన్స్పెక్టర్లు,31 మంది ఎస్ఐ లు,106 మంది ఏ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్,323 మంది కానిస్టేబుల్స్, 31 మంది మహిళా పోలీసులు ఉన్నారు. రూట్‌మ్యాప్ ప్రకారం ప్రతి మలుపు వద్ద అదనపు సిబ్బందిని నియమించారు. డీజే సౌండ్ వ్యవహారంలో ఆదేశాలు ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిమజ్జన శోభాయాత్రలో ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ప్రజలు పోలీసులు ఇచ్చిన సూచనలను పాటించి, శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలియజేశారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, పట్టణ ఎస్సై ప్రవీణ్ కుమార్, ఆర్ఐ రామ్ నిరంజన్ పాల్గొన్నారు.







# జైజై గణేశా, గణపతి బొప్పా మోరియా

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
ఒకవైపు డప్పుల శబ్దం.. మరో వైపు జైజై గణేశా, గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలు. విగ్రహాల ముందు చిందేస్తున్న యువత. ఇలా శుక్రవారం కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సందడి నెలకొంది. జిల్లా వ్యాప్తంగా ఆయా కూడళ్లలో గణనాథుల విగ్రహాలు ప్రతిష్ఠించిన భక్తులు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులు ముగిసిన అనంతరం శు క్రవారం గణనాథుల ప్రతిమలకు భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. భారీ బందోబస్తు, పటిష్ట ఏర్పాట్లతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. శోభాయాత్ర సందర్భంగా రంగుల రంగుల విద్యుత్ దీపాల వెలుగులు, చిన్నా పెద్ద చిందులు, మహిళల కోలాటాలతో ఆసిఫాబాద్ పట్టణం అధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భక్తుల కొలాహలం మధ్య వినాయక విగ్రహలను ఘనంగా పెద్దవాగులో నిమజ్జనం చేశారు. తొమ్మిది రోజుల పాటు మండపాల్లో కొలువు

**గంగమ్మ ఒడికి గణనాథుడు**
**కన్నుల పండువగా శోభాయాత్ర నిర్వహణ**
**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**

దీరిన గణనాథులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని వివిధ కాలనీలలో కొలువు దీరిన 60 విగ్రహలను ప్రత్యేక వాహనాలలో అందంగా అలంకరించి ప్రధాన వీదుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. చిన్నపెద్ద తేడా లేకుండా భక్తి గీతాలతో నృత్యాలు చేస్తూ శోభయాత్రలో పాల్గొన్నారు. వినాయక విగ్రహలను పట్టణంలోని వివేకానందచౌక్, అంబేద్కర్‌చౌక్, గాంధీచౌక్, బ్రహ్మణవాడ, రావులవాడ, రాజంపేట, కంచుకోట మీదుగా పెద్దవాగుకు తరలించారు.. నిమజ్జన వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకొకుండా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు ఏఎస్పీ చిత్తరంజన్ నేతృత్వంలో పట్టణ సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సైలు, పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. పెద్దవాగు వద్ద విగ్రహల నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్, పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బారీ వర్షాల కారణంగా పెద్దవాగు నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. పెద్ద విగ్రహలను నిమజ్జనం చేసేందుకు క్రేన్‌లను ఏర్పాటు చేశారు. నిమజ్జన వేడుకలను ఆర్డీవో లోకేశ్వర్‌రావు, తహసీల్థార్ రీయాజ్‌ఆలీ, మున్సిపల్ కమిషనర్ గజానంద్‌లు పర్యవేక్షించారు. భక్తుల సౌకర్యర్థం అయా సంఘాల ఆధ్వర్యంలో మంచినీరు, పులిహొర ప్యాకేట్లను పంపిణీ చేశారు. శనివారం తెల్లవారుజాము వరకు నిమజ్జన వేడుకలు కొనసాగాయి. చింతల మానేపల్లి మండల వ్యాప్తంగా వినాయక నిమజ్జన వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. నవరాత్రుల పాటు ప్రత్యేక పూజలు అందున్న గణనాథులను భక్తులు భాజాభజంత్రీలు, కోలాటాలు, నృత్యాలు చేస్తూ గ్రామపెద్దలు, గణేష్ మండలీల నిర్వహ కులు, యువతీ, యువకులు గ్రామ సమీపంలోని వాగుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేశారు. బెజ్జూరు మండలంలో శుక్రవారం పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. గణనాథుల లడ్డు వేలం నిర్వహించారు. వేలం పాటలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని దక్కించుకున్నారు. కెరమెరి మండల కేంద్రంతో పాటు గోయగాం, సావర్‌ఖేడ గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందో బస్తు నిర్వహించారు. దహెగాం మండల వ్యాప్తంగా వినాయక నిమజ్జనంను భక్తులు ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథులకు భక్తులు భాజాభజం త్రీలు, కోలాటాలు, నృత్యాలు చేస్తూ యువతీకువులు గ్రామాల సమీపంలోని పెద్దవాగు, ఎర్రవాగు, చెరువులలో నిమజ్జనం చేశారు.లడ్డు, కలశం, పండ్లు వేలం పాటలో పలువురు పోటీపడి దక్కించుకున్నారు.

# ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు



**తాండూర్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తాండూర్ మండలంలో శుక్రవారం వినాయక నిమజ్జన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలు మిన్నంటగా మండలంలో వినాయకుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. 9 రోజుల పాటు పూజలందుకున్న ఏకదంతుడికి మండలంలోని ప్రముఖులు పూజలు చేసిన అనంతరం భారీ బందోబస్తు నడుమ శోభాయాత్రను ప్రారంభించారు. అందంగా అలంకరించిన వాహనాలలో గణనాధున్ని కొలువుంచి వీధుల్లో ఊరేగించగా ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఆయా ఉత్సవ సమితిల సభ్యులు, యువకులు, మహిళలు, చిన్నారులు డప్పు చప్పుళ్ల మధ్య గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ కోలాటాలు, నృత్యాలతో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఊరేగింపులు నిర్వహించారు. ఐబీలో శ్రీ గణేష్ మండలి వినాయకుడి శోభాయాత్రలో సాంప్రదాయ నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. తమ గృహాల ముందుకు వచ్చిన శోభాయాత్ర రథాలను మహిళలు నీటితో కడిగి మంగళహారతులు ఇచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. తాండూర్ సీఐ దేవయ్య ఆధ్వర్యంలో తాండూర్, మాదారం ఎస్సైలు డీ కిరణ్ కుమార్, సౌజన్య పోలీసుల భారీ బందోబస్తు నడుమ శోభాయాత్రలు ముందుకు సాగాయి. మండల కేంద్రంలోని శ్రీ గణేష్ మండలి నిర్వహకులు నవరాత్రుల్లో పూజించిన లడ్డును వేలం వేయగా రూ.51,111లకు కొత్తపల్లి గ్రామానికి చెందిన తాండూరి బాపురావు రజిత దంపతులు కైవసం చేసుకున్నారు. బంగారు లక్ష్మి, గణపతి ప్రతిమలను రూ.77,777లకు మండల కేంద్రానికి చెందిన సూరినేని రవీందర్ రావు సరోజ దంపతులు, దుగ్యాల హనుమంతరావు రేఖరాణి దంపతులు ఇరువురు వేలంలో కైవసం చేసుకున్నారు. కలశాన్ని ఠాకూర్ ఉగ్రావ్ సింగ్ సుహాసిని దంపతులు రూ. 5,555 లకు దక్కించుకున్నారు.

## ఏడు సహకార సంఘాల
# పదవీకాలం పొడిగింపు

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని 12 సహకార సంఘాలాలో ఏడు సంఘాల పాలకవర్గాల పదవీకాలాన్ని పొడగిస్తూ రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు 14వ తేదీతో పీఏసీఎస్‌ల గడువు ముగియగా రైతులకు సేవలందిస్తూ మెరుగ్గా ఉన్న సంఘాల పదవీ కాలాన్ని మాత్రమే పొడిగించి మిగిలిన సంఘాలను పెండింగ్‌లో పెట్టింది. 2020లో ఎన్నికలు జరగడంతో పాలకవర్గాలు ఏర్పాటయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 14న పదవీకాలం ముగిసింది. అప్పట్లో ఎన్నికలు నిర్వహించే వీలు లేకపోవడంతో ఆరు నెలలు పొడిగించారు. అదీ ఆగస్టు14న ముగిసిపోవడంతో మరో అరు నెలలు పెంచుతున్నట్లు ప్రకటించినా సంఘాల పనితీరును తెలియజేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ఉత్కంఠ నెలకొంది. చివరికి పనితీరు మెరుగ్గా ఉన్న సొసైటీల పదవీకాలాన్ని పొడిగించి మిగిలిన సంఘాల పాలక వర్గాలను పెండింగ్‌లో పెట్టింది. అడిట్ అభ్యంతరాలు ఉన్నవి, అక్రమాలు చోటు చేసుకున్న సంఘాల పాలకవర్గాలను పెండింగ్‌లో ఉంచినట్లు తెలుసోంది. అయా సంఘాల పనితీరును క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి పొడిగించే వీలుందనే అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. సిర్పూర్(యూ)లోని బుర్నూర్, జైనూరు, కెరమెరి, కాగజ్‌నగర్, కౌటాల మండలంలోని గురుడుపేట, సిర్పూర్(టి), దహెగాం సంఘాలకు పొడిగించారు. ఆసిఫాబాద్, వాంకిడి, రెబ్బెన, తిర్యాణి, బెజ్జూరు సంఘాలను ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది.



## విశ్వరూపం చూపించిన అనుష్క..

లేడీ క్వీన్ అనుష్క శెట్టి రెండేళ్ల తర్వాత మళ్లీ థియేటర్‌లోకి ప్రేక్షకులను అలరించింది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఘాటీ సినిమాతో నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటికే అమెరికాలో ప్రీమియర్ షోలు పడటంతో సినిమా ఎలా ఉందనే టాక్ వచ్చేసింది. మరి అనుష్క శెట్టి ముఖ్య పాత్రలో నటించిన ఈ మూవీ ఎలా ఉందో ట్విట్టర్ రివ్యూలో తెలుసుకుందాం. ఘాటీ మూవీలో అనుష్క అయితే తన విశ్వరూపం చూపిస్తుందని డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పలు మార్లు తెలిపారు. అయితే క్రిష్ చెప్పినట్లే అనుష్క మూవీలో అయితే తన విశ్వరూపం చూపించిందని నెటిజన్లు ట్వీట్స్ చేస్తున్నారు. ముఖ్యంగా కొన్ని సీన్లు అయితే సలార్, కేజీఎఫ్ లెవెల్‌లో ఉంటాయని, వాటిని చూస్తే గూస్‌బంప్స్ వస్తున్నాయని నెటిజన్లు అంటున్నారు. అయితే సలార్‌లో కాటేరమ్మ సీన్ టైప్ ఘాటీలో కూడా ఇలాంటి సీన్ ఉంటుందట. ఈ సీన్ మొత్తం సినిమాకి హైలెట్ అని నెటిజన్లు అంటున్నారు. మరికొందరు సినిమా సాధారణంగా ఉందని, అనుష్కను ఆ పాత్రలో చూడలేకపోయామని అంటున్నారు. ఇంటర్వెల్ వరకు కూడా సినిమా చూడటం చాలా కష్టమని అంటున్నారు. అనుష్క యాక్టింగ్, సాంగ్స్ బాగున్నాయి. కానీ కొన్ని యాక్షన్ సీన్స్ ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. కొన్నిసార్లు ఈ యాక్షన్ సీన్స్ బోరింగ్‌గా అనిపిస్తాయని నెటిజన్లు అంటున్నారు. సినిమా యావరేజ్‌గా ఉందని, మొత్తం సినిమాలో వావ్ మూమెంట్స్ అనేలా సీన్స్ లేవని అంటున్నారు. ఫస్టాఫ్ కంటే సెకండాఫ్ కాస్త బాగుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.



## మిరాయ్ సెన్సార్ పూర్తి..



మూవీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్ కమింగ్ మూవీస్ లో "మిరాయ్"ఒకటి. ఫాంటసీ, యాక్షన్, పురాణాత్మక అంశాలతో కూడిన ఈ భారీ సినిమా 2025 సెప్టెంబరు 12న థియేటర్లలో విడుదల కానుంది(Mirai Release Date). ఈ టెక్నికల్ మాస్టర్ గా పేరుపొందిన కర్తీక్ ఘట్టమనేని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. విజువల్ వండర్ గా రూపొందిన మిరాయ్, అద్భుతంగా ఉండబోతోందని టీజర్, ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోంది.ఈ కథ మోడ్రన్ ఫాంటసీ నేపథ్యంలో సాగుతుంది. చారిత్రకంగా ప్రసిద్ధుడైన సమ్రాట్ అశోకుని కాలానికి సంబంధించిన తొమ్మిది గుప్త గ్రంథాలచుట్టూ కథ తిరుగుతుంది. ఇవి సాధారణ మనిషిని దేవుడు స్థాయికి తీసుకెళ్లగల శక్తి కలిగినవి. అయితే, వాటిని చేజిక్కించుకోవాలని దుష్టశక్తుల కుట్రలు మొదలవడంతో, అప్పుడు మిరాయ్ అనే యువ యోధుడు ఈ పవిత్ర రహస్యాలను రక్షించడానికి తన లక్ష్యాన్ని తెలుసుకుని మిషన్‌లోకి దిగి, దుష్టశక్తులతో చేసే పోరాటమే మిగిలిన కథ. ఈ సినిమాలో తేజ సజ్జా(Teja Sajja) ప్రధాన పాత్రలో నటిస్తుండగా, మంచు మనోజ్(Manchu Manoj) విలన్ పాత్రలో కనిపించనున్నాడు, రితికా నాయక్, శ్రీయా శరణ్, జగపతిబాబు, జయరాం వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గౌరహరి సంగీతం అందించగా, People Media Factory సంస్థ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఈ సినిమా తెలుగు సినిమాగా రూపొందినా, దేశవ్యాప్తంగా హిందీ, తమిళం, మలయాళం, ఇతర భాషల్లో డబ్బింగ్ జరుగుతోంది. మూవీ టీమ్ ఇప్పటికే విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. టీజర్, ట్రైలర్ విడుదల సందర్భంగా ఆన్‌లైన్, టీవీ, సోషల్ మీడియా వేదికలపై ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (CBFC) నుండి U/A 16 + సర్టిఫికేట్ పొందింది. 16 ఏళ్లు నిండినవారు తల్లిదండ్రుల సమక్షంలో చూడవచ్చు. ఇది యాక్షన్, థీమ్ కొంచెం ఎక్కువగా ఉన్నందున సెన్సార్ U/A 16 + సర్టిఫికేట్ ఇచ్చింది. అయితే ఈ సినిమాకి మొత్తం రన్ టైమ్ 169 నిమిషాలు (అంటే 2 గంటలు 49 నిమిషాలు) గా ఫైనల్ చేశారు. ఇక ప్రేక్షకులు రెండు గంటలకు పైగా ఒక అద్భుతమైన విజువల్ జర్నీకి సిద్ధంగా ఉండాల్సిందే..!

## సారీ అమ్మా

పిల్లలు ఎంత పెద్ద వాళ్లైనా తల్లిదండ్రులకు మాత్రం ఎప్పటికీ చిన్న పిల్లలే. అందుకే వారు ఎప్పుడు బయటికెళ్తున్నా వారికి జాగ్రత్తలు చెప్పడంతో పాటూ తిరిగి ఇంటికి వచ్చి వారి కళ్ల ముందు కనిపించే వరకు దేవుడిని ప్రార్థిస్తూనే ఉంటారు. సెలబ్రిటీలు సైతం ఇందుకు అతీతులు కాదు. ఇదే విషయాన్ని రీసెంట్ గా మెగా డాటర్ నిహారిక తన సోషల్ మీడియాలో తెలిపారు.తెలుగు ఆడియన్స్ కు నిహారిక గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఓ వైపు నటిగా సినిమాలు చేస్తూనే, మరోవైపు నిర్మాతగా కూడా సినిమాలను నిర్మిస్తూ బిజీగా ఉంటున్నారు నిహారిక. అయితే సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ నిహారిక తన ఫ్రెండ్స్ తో లైఫ్ ను ఎంజాయ్ చేస్తూ వాటికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను ఎప్పటికప్పుడు తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటారు.సోషల్ మీడియాలో తనకు సంబంధించిన అప్డేట్స్ ను అందిస్తూ ఫ్యాన్స్ కు టచ్ లో ఉండే నిహారిక తాజాగా చేసిన ఓ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుంది. నిహారిక తన ఇన్‌స్టాలో ఓ వీడియోను పోస్ట్ చేస్తూ దానికి సారీ అమ్మా! అంటూ క్యాప్షన్ ను యాడ్ చేశారు. ఆ వీడియోలో ఎత్తైన వాటర్‌ఫాల్ వద్ద పెద్ద ఎత్తున నీటి ప్రవాహంతో పాటూ విపరీతమైన గాలితో ప్రమాదకరమైన వాతావరణంలో నిహారిక ఎంజాయ్ చేస్తూ కనిపించారు. నిహారిక చేసిన పోస్ట్ కు తన వదిన లావణ్య త్రిపాఠి నవ్వుతున్న ఎమోజీ పెట్టి కామెంట్ చేయగా ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు మాత్రం నిహారికకు జాగ్రత్తలు చెప్తూ అమ్మ చెప్పినట్టు మీరు క్షేమంగా రావాలని కోరుకుంటున్నామని కామెంట్స్ చేస్తున్నారు. కమిటీ కుర్రోళ్లు సినిమాతో నిర్మాతగా మంచి సక్సెస్ ను అందుకున్న నిహారిక ప్రస్తుతం సంతోష్ శోభన్ హీరోగా నెక్స్ట్ మూవీ షూటింగ్ ను కూడా స్టార్ట్ చేశారు.



## వివాదంలో మృణాల్..

ఇటీవల రకరకాల కారణాలతో మృణాల్ ఠాకూర్ పేరు నిరంతరం మీడియా హెడ్ లైన్స్‌లోకొస్తోంది. ప్రముఖ కోలీవుడ్ నటుడు ధనుష్ తో మృణాల్ ప్రేమలో ఉందని నెటిజనులు ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ పుకార్లను మృణాల్ ఖండించనూ లేదు ఔనని అనలేదు.ఇదిలా ఉండగానే, ఇప్పుడు మృణాల్ ఓ కొత్త వివాదంలో చిక్కుకుంది. ఈసారి బాలీవుడ్ లో ప్రముఖ కథానాయికను ఉద్దేశించి పేరు ప్రస్తావించకుండానే మృణాల్ చేసిన ఓ కామెంట్ హాట్ టాపిగ్గా మారింది. ``గతంలో ఓ స్టార్ హీరో సినిమాలో అవకాశం వస్తే నిరాకరించాను. ఆ సినిమాలో నటించిన కథానాయిక స్టార్ డమ్ సంపాదించినా కానీ, ఇప్పుడు సినిమాలు చేయడం లేదు!`` అని కామెంట్ చేసింది. అయితే `సుల్తాన్` చిత్రంలో సల్మాన్ సరసన నటించిన అనుష్క శర్మ గురించే ఈ కామెంట్ చేసిందంటూ నెటిజనులు గెస్ చేస్తున్నారు. అనుష్క శర్మను మృణాల్ టార్గెట్ చేసిందని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే అనుష్క శర్మతో మృణాల్ పోలికేమిటో అర్థం కావడం లేదని నెటిజనులు విమర్శించడం కొసమెరుపు. అనుష్క శర్మ బాలీవుడ్ లో అగ్ర కథానాయికగా కొనసాగుతుండగానే పెళ్లి, పిల్లలు అంటూ లైఫ్ లో సెటిలైంది. ప్రస్తుతం తన వారసుల ఆలనాపాలనా చూడటం, కుటుంబ జీవనానికి ప్రాధాన్యతనిస్తోంది. స్టార్ డమ్ కంటే వ్యక్తిగత జీవితాన్ని అనుష్క శర్మ ప్రేమిస్తోంది. పైగా ఆధ్యాత్మిక పంథాలో గొప్ప సాంప్రదాయాన్ని అనుసరించే అనుష్క శర్మపై మృణాల్ కామెంట్లు చేయడాన్ని చాలా మంది నెటిజనులు తప్పు పడుతున్నారు. మృణాల్ ప్రస్తుతం అల్లు అర్జున్ - అట్లీ కాంబినేషన్ చిత్రంతో పాటు, అడివి శేష్ డెకాయిట్ లోను నటిస్తోంది.





"ప్రపంచమంతా స్వార్థంతో నిండిపోయింది. నేను ఒంటరి అయిపోయాను" అని మనలో మనం చాలా సార్లు అనుకునే ఉంటాం. ఇంతకీ ఒంటరి అవటం అంటే ఏమిటి? మనతో ఎవరూ లేకపోవటమే కదా. కానీ, మర్చిపోతున్న విషయం ఒకటుంది. మనమీద మనకు నమ్మకం లేనప్పుడే చిన్న ఫెయిల్యూర్‌ని కూడా భరించలేకపోతున్నాం. అంటే.. మనల్ని మనం నమ్మటం లేదు.

# ఒక ఫెయిల్యూర్ ఎదురైతేనే!

## సక్సెస్ అంటే తెలిసేది

**ఇంటర్వ్యూ, ఎగ్జామ్, స్టార్టప్ ఏదైనా కావచ్చు.. అన్నిసార్లూ మనం సక్సెస్ కాకపోవచ్చు. కానీ, అదే చివరి ప్రయత్నం కాదనే ఆలోచన రాకపోవటం.. మనమీద మనకు నమ్మకం లేకపోవడమే ఫెయిల్యూర్‌కి కారణంగా భావిస్తున్నాం. ఈ ఒక్క బలహీనత మీద పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పేరుతో వందల కోట్ల బిజినెస్ జరుగుతోంది. పర్సనాలిటీ డెవలప్‌మెంట్ మీద వచ్చిన పుస్తకాలు కానీ, జరిగే క్లాసులు కానీ.. మొత్తంగా చెప్పేది ఒక్కటే. 'మిమ్మల్ని మీరు నమ్ముకోండి.. మీలో ఉన్న శక్తే మిమ్మల్ని నడిపిస్తుంది' అని.**

### పరాజయాలు.. పాఠం నేర్పటానికే..

ఏదైనా చేయాలనకున్నప్పుడు మనకు సలహాలిచ్చేవాళ్లు వందల్లో ఉంటారు. కానీ, వాటిలో ఏది ఫాలో అవ్వాలో మనకు మాత్రమే తెలుస్తుంది. పుట్టిన దగ్గరినుంచీ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉంటాం. కానీ ఒక్క ఫెయిల్యూర్‌కే కుంగిపోవటం ఎందుకు? అన్న ప్రశ్న చాలు మళ్లీ మనం లేచి నిలబడేందుకు. ఎవరు ఏది చెప్పినా మన నిర్ణయమే చివరిది అనుకున్నప్పుడు అప్పటిదాకా ఉన్న డిప్రెస్డ్ ఫీలింగ్ కనిపించదు. పసి ప్రాయంలో ఒక్క అడుగు వేయలేక కిందపడ్డ వాళ్లే.. నేడు ఎవరెస్ట్ శిఖరాన్ని తమ కాళ్ల కింద చూసుకుని ఆనందిస్తున్నారు. పరాజయాలు ఉన్నదే మనకు పాఠం నేర్పటానికి. ప్రపంచాన్ని ప్రభావితం చేయగల వ్యక్తులు చాలామంది అలాంటి పాఠాలు నేర్చుకున్నవాళ్లే.





### సోనీ.. ఇలా మొదలైంది..

రెండో ప్రపంచ యుద్ధం నుంచి తేరుకున్న జపాన్‌లో మసారు ఇబుకా, అకియో మోరిటా కలిసి ఓ ఎలక్ట్రానిక్ రైస్ కుక్కర్‌ను తయారు చేశారు. ఆ కుక్కర్ పనితీరు ఏమాత్రం బాగుండేది కాదు. అందులో అన్నం వండితే ఒక్కోసారి సరిగ్గా ఉడికేది కాదు. తినడానికి వీల్లేకుండా తయారయ్యేది. అయినా వాళ్లిద్దరూ వెనకడుగు వేయలేదు. ఎంతో కష్టపడి లోపాలను సరిదిద్దారు. అంతా కష్టపడ్డా వారు అమ్మగలిగింది వంద కుక్కర్లు మాత్రమే! ఈ ఎదురుదెబ్బల నుంచి నేర్చుకున్న పాఠాలతోనే వారు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల సంస్థ 'టోక్యో త్సుషిన్ కోగ్యో'ను మొదలుపెట్టారు. అదే ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన సోనీ.

### హ్యారీపోటర్‌ను వద్దు పొమ్మన్నారు..




జేకే రౌలింగ్ రాసిన 'హ్యారీపోటర్' నవల ప్రపంచవ్యాప్తంగా ఎంత పాపులరో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కానీ, హ్యారీ పోటర్ సిరీస్‌లో మొదటి నవల 12 సార్లు రిజెక్ట్ అయ్యింది. అయినా.. ఆ రిజెక్షన్‌లే రౌలింగ్‌కు పాఠం నేర్పాయి. అమెరికన్ రచయిత స్టీఫెన్ కింగ్స్ రచించిన మోస్ట్ పాపులర్ నవల 'క్యారీ' 30 సార్లు రిజెక్ట్ అయ్యింది. ఈ నవల విడుదలైన తర్వాత కూడా అందులో ఉండే కంటెంట్ చాల భయంకరంగా ఉందనే కారణంతో దీన్ని యునైటెడ్ స్టేట్స్ లో ఉన్న అన్ని స్కూళ్లలో నిషేధించారు.

### 3వేల సార్లు ఫెయిల్యూర్..

ఫెయిల్యూర్స్ ఎదురవటం అంటే మన గెలుపునకు బలమైన పునాది పడుతున్నట్టే. అందుకు విద్యుత్ బల్బ్ తయారీ కోసం థామస్ అల్వా ఎడిసన్ పడిన తపన ఓ ఉదాహరణ. ఎలక్ట్రిక్ బల్బ్ నుంచి వెలుతురు చూసేందుకు థామస్ ఎడిసన్ దాదాపు 3వేల సార్లు ఫెయిలయ్యాడు. అయినా ప్రయత్నాలు ఆపలేదు. ఆఖరికి అనుకున్నది సాధించాడు.



### ఒకప్పుడు రిజెక్ట్ అయినవాళ్లే..

ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు సక్సెస్ ఫుల్ అనిపించుకున్న వాళ్లంతా ఒకప్పుడు రిజెక్ట్ అయినవాళ్లే.. మన టాలెంట్ గురించి పెట్టుకున్న నమ్మకాలు చెదిరిపోయేలాంటి ఓటమి ఎదురైతే ఎవరైనా జంకుతారు. కుంగిపోవడం, ఆ పనుల నుంచి పూర్తిగా తప్పుకోవడం, డిప్రెషన్‌లోకి వెళ్లిపోవడం కనిపిస్తుంటుంది. కానీ, చరిత్రలో తిరుగులేని విజయాలు సాధించిన ఏ మనిషి జీవితం చూసినా సక్సెస్ వెనుక వందలకొద్దీ ఫెయిల్యూర్స్ ఉంటాయి. కానీ, ఫెయిల్యూర్స్ లేకపోతే ఈ సక్సెస్ ఉండేది కాదని కూడా గమనించాలి. సామాన్యంగా ఏ మనిషికీ పుట్టుకతోనే అద్భుతాలు చేసే శక్తి ఉండదు. ఒక గొప్ప పని చేయడానికి ఓ పది లక్షణాలు కావాల్సి వస్తే.. మహా అయితే అందులో ఓ అయిదారు ఉంటాయి. మిగతావి మనం ఫెయిల్యూర్స్ నుంచి నేర్చుకునేవే.

### కుక్క మాంసాన్ని తిని..

వాల్ట్ డిస్నీ మొదటి యానిమేషన్ సంస్థ 'న్యూమన్ లాఫ్ ఓగ్రామ్'.. 1920లో ఈ సంస్థ తీవ్రమైన ఫైనాన్షియల్ క్రైసిస్‌లో పడింది. ఎంతగా అంటే.. కనీసం రెంట్‌లు కూడా చెల్లించలేని పరిస్థితి ఎదురైంది. కడుపు నింపుకునేందుకు బలవంతంగా కుక్క మాంసాన్ని తినేవాడట వాల్ట్ డిస్నీ. అలాంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్న ఆయన 1966లో చనిపోయే నాటికి.. ప్రస్తుత మన లెక్కల్లో చెప్పుకోవాలంటే దాదాపు 32వేల కోట్ల రూపాయలు సంపాదించారు.

### ఫస్ట్ అటెంప్ట్‌లోనే ఫెయిల్యూర్...

ప్రపంచ సంపన్నుల్లో ఒకరైన బిల్‌గేట్స్ అంటే అందరికీ తెలిసిన వ్యక్తే. మైక్రోసాఫ్ట్ ఫౌండర్‌గా అయన అంటే అందరికీ గౌరవం. కానీ, తాను తొలిసారి ఎంటర్‌ప్రెన్యూర్‌గా మొదలెట్టిన డేటా ప్రాసెస్ అండ్ ఎనలైజ్ చేసే కంపెనీ 'ట్రాఫ్ ఒ డేటా' డిజాస్టర్ అయ్యింది. ఆ తర్వాత దాన్నుంచి కోలుకుని ఎన్నో కొత్త ఆలోచనలతో మైక్రోసాఫ్ట్ కంపెనీ ప్రారంభించారు. అది ఇప్పుడు ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. ఆ తర్వాత విజయపరంపరతో ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా నిలిచారు.




### వీళ్లంతా ఫెయిల్యూర్ చూసినవాళ్లే..

హ్యారీపోటర్ రచయిత జె.కె.రౌలింగ్, రివల్యూషనరీ యాపిల్ సంస్థ అధినేత స్టీవ్ జాబ్స్, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, విద్యుత్ బల్బ్ కనిపెట్టిన థామస్ ఎడిసన్, అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహాం లింకన్, బాస్కెట్‌బాల్ లెజెండ్ మైఖెల్ జోర్డాన్, మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ ఫిల్మ్ మేకర్ స్టీవెన్ స్పీల్‌బర్గ్, మిక్కీ మౌస్ క్రియేటర్ వాల్ట్ డిస్నీ, పెయింటింగ్ ఆర్టిస్ట్ విన్సియెంట్ వాన్‌గో, హారర్ నవలా రచయిత స్టీఫెన్ కింగ్.. వీళ్లంతా ఫెయిల్యూర్స్‌ని ఎదుర్కొన్నవాళ్లే.. ఎన్నో ప్రయత్నాల తర్వాత వాళ్లు సక్సెస్‌ను చూశారు.



# యూరియా కోసం అరిగోస

## ఆలస్యంగా వేస్తే వరి పైరు ఎదగదని రైతుల ఆందోళన

**దస్తూరాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
'వరి నాట్లు వేసి నెల రోజులైనా ఇప్పటివరకు ఒక్కసారి కూడా యూరియా చల్లింది లేదు. ఇప్పుడు కూడా యూరియా ఎప్పుడు దొరుకుతదో తెలుస్తలేదు. ఇట్లయితే వరి పైరు ఎట్ల ఎదుగుతది' అని రైతులు ఆందోళన చెందుతున్నారు. నిర్మల్ మండలం కొట్ల (బీ) గ్రామంలో మంజులాపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో 450 యూరియా బస్తాలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ విషయం తెలుసుకొని రైతులతో పాటు మహిళా రైతులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో వచ్చి బారులు తీరారు. ఆధార్‌కార్డు జిరాక్స్‌ను తీసుకొని ఒక్కొక్కరికీ నాలుగు బ్యాగుల చొప్పున టోకెన్లు అందించారు. గంటలోపే యూరియా పంపిణీ పూర్తయింది. కొందరికి రెండు బ్యాగులే దొరకగా, మరికొందరికీ మొత్తానికే అందకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. దస్తురాబాద్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో 450 బస్తాలు యూరియా రావడంతో పలు గ్రామాల నుంచి రైతులు వచ్చి పెద్ద సంఖ్యలో బారులు తీరారు. గంటల తరబడి నిలబడినప్పటికీ కొందరు రైతులకు అందకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. యూరియా వేయకపోవడంతో వరి పైరుపై ప్రభావం పడిందని , ఆలస్యంగా వేస్తే లాభం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వీధి కుక్కల దాడిలో చిన్నారికి తీవ్రగాయాలు

**కాసిపేట, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ముత్యంపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఆవరణలో శుక్రవారం వీధి కుక్కల దాడిలో చిన్నారికి తీవ్రగాయాలయ్యాయి. మోడల్ స్కూల్ హాస్టల్ ఆవరణలో చిన్నారి చొప్పరి అక్షిత ఒకటవ తరగతి విద్యార్థిని. తన తల్లితో స్కూల్ ఆవరణలో ఉండగా ఒక్కసారిగా అక్కడికి వచ్చిన కుక్కల మంద చిన్నారిపై దాడి చేశాయి. తల భాగం, శరీరంపై కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి. దీంతో కుక్కలు దాడిని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై కుక్కలను తరమేసి చిన్నారిని కాపాడారు. దాడిలో గాయపడ్డ ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. తల భాగంలో గాయాలు తీవ్రంగా ఉండడంతో సర్జరీ చేయాలని వైద్యులు సూచించినట్లు కుటుంబీకులు తెలిపారు. ముత్యంపల్లిలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, నివారించాలని స్థానికులు కోరారు.



## డీజే శబ్దాలతో నలుగురు పిల్లలకు అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు

**ముథోల్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా భైంసా పిప్రికాలనీలో గణేష్ శోభాయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన డీజేల భారీ శబ్దాల వల్ల నలుగురు పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.



## నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన నాలుగు డీజేలు సీజ్

- ఇచ్చోడ సీఐ సిఐ బండారి రాజు
- అధిక శబ్దం వచ్చేలా డీజే ల ఏర్పాటు.
- నేరడిగొండా మండలం, వడూర్ గ్రామంలోని ఘటన.
- సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారమే ఏర్పాటు చేయాలి.
- డీజే యజమానులు, ఆపరేటర్లపై 4 కేసులు నమోదు

**ఇచ్చోడ, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
సుప్రీంకోర్టు నియమ నిబంధనకు లోబడి సౌండ్ బాక్సులను ఏర్పాటు చేయాలని అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు. గురువారం నేరడిగొండ మండలం వడూరు గ్రామం నందు గణపతి మండపాల వద్ద నిబంధనలకు అధిక్రమించి ఏర్పాటు చేసిన నాలుగు డీజేలను స్వాధీనం చేసుకొని డీజే యజమానులపై, ఆపరేటర్లపై నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు



కలిగేలా అధిక శబ్దం వచ్చే విధంగా డీజేలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణపతి మండపాల వద్ద ఎలాంటి డీజేలకు అనుమతి లేదని అతిక్ర మించిన వారి పై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేరేడుగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కుక్కల దాడిలో ఆవు మృతి

**బోథ్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండల కేంద్రంలో కుక్కల దాడిలో ఆవు మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని మర్లపెల్లి చౌరస్తా సమీపంలో గురువారం రాత్రి ఒక ఆవు పై కుక్కలు దాడి చేశాయి. ఈ విషయం తెలిసి పశు వైద్య సిబ్బంది ఆవుకు వైద్యం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా కుక్కల భారీ నుండి ప్రజలను, పశువులను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## బెల్ట్ షాపులపై పోలీసుల దాడి



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ పట్టణంలోని అక్రమంగా బెల్ట్ షాపుపై ఆసిఫాబాద్ పోలీసులు దాడులు చేశారు. సీఐ బాలాజీ వరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలో గణేష్ నిమజ్జనం నేపథ్యంలో రెండు రోజులు వైన్స్ షాపులు బంద్ కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం పట్టణంలోని సాయి బాబా ఆలయం ఎదుట ఓ బెల్ట్ షాపులో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి 1లక్ష విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఒకరి పై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల స్వాధీనం

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
అక్రమంగా తరలిస్తున్న పశువులను శుక్రవారం ఉదయం చింతలమానేపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. చింతలమానేపల్లి గ్రామ సమీపంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో అటుగా వెళ్తున్న మూడు బొలెరో వాహనాలను ఆపి తనిఖీ చేయగా.. సుమారు 20పైగా పశువులు. ఇందులో 8 చనిపోయినవి ఉన్నాయి. ఇక వాటికి సంబంధించిన ఎలాంటి అనుమతులు లేకుండా వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



## రైలు కింద పడి ఒకరి ఆత్మహత్య

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్‌లో రైలు కింద పడి గుర్తుతెలియని ఓ వ్యక్తి శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంచిర్యాల వైపు నుంచి బల్లార్షా వైపుకు వెళ్తున్న రైల్ కిందపడి ఆత్మహత్య చేసుకోగా ముఖం నుజ్జునుజ్జు కాగా స్థానికులు గమనించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలిస్తే 60 నుంచి 65 ఏళ్ల పైబడి ఉంటాయని, ఎడమ చేతి పై పీ గంగయ్య అనే పచ్చబొట్టు వేసిందని.. మృతదేహాన్ని గుర్తించేందుకు ఎలాంటి ఆధారాలు లభించలేదని రైల్వే పోలీసులు తెలిపారు.

## తప్పుడు ప్రచారం చేస్తే కేసులు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ శివాజీ చౌక్ వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఓ మండపానికి చెందిన రెండు గ్రూపుల మధ్య మద్యం మత్తులో ఘర్షణ జరిగింది. ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కు మార్ అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. వినని వా రిని బలవంతంగా చెదరగొట్టి పంపించారు. కొందరు పోలీ సులు కొట్టారని దుష్ప్రచారం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

## జ్వరంతో మహిళ మృతి..

**తిర్యాణి, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
తిర్యాణి మండలంలోని గోయగాం గ్రామ పంచాయతీ పరిధిలోని సోనాపూర్ గ్రామానికి చెందిన రాజక్క (45) గురువారం రాత్రి జ్వరంతో మృతి చెందింది. ఆమె గత ఐదు రోజుల నుంచి తీవ్ర జ్వరంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ఆమెను మంచిర్యాల ప్రభుత్వం ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి రెఫర్ చేశారు. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేక ఇంటికి వచ్చారు. దీంతో ఆమె రాత్రి మృతి చెందింది. డెంగ్యూ జ్వరంతో రాజక్క మృతి చెంది ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు.



## ఐదుగురిపై కేసు నమోదు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
రాణి సతీష్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలను తిలకించడానికి వస్తున్న మహిళలను ఐదుగురు ఆకతాయిలు వేధించడంతో వారిని పోలీసులు పట్టున్నారు. పట్టణానికి చెందిన మయూర్, సిద్ధు, కార్తీక్, గణేష్, వినాయక్‌లు వికృత చేష్టలు చేస్తూ మహిళలను వేధించడంతో వారిపై కేసు నమోదు చేశారు.






# పేదవాడి సొంతింటి కలలు సాకారం చేస్తున్న కేంద్రం

**కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యంతో గిరిజనులకు ఇళ్ల మంజూరు**

**లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలను అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** దేశంలో ఇల్లు లేని వారెవ్వ రూ ఉండవద్దనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదవాడి సొంతిల్లు కలలు సహకారం చేస్తుందని ఎంపీ గోడం నగేష్, ఎమ్మె ల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జడ్పీ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రధానమంత్రి జన్ మన్ యోజన పథకం కింద ఇళ్ల మంజూరైన లబ్ధిదారులకు కలెక్టర్ రాజర్షి షా తో కలిసి మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వెనుకబడిన గిరిజనులకు ఇళ్ల మంజూరు ఉత్తర్వులు జారీ చేయబడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన్ మన్ యోజన కింద ఈ ఇళ్ల మంజూరుతో పేద ప్రజలకు భరోస కలిగింద న్నారు. ఇండ్ల నిర్మాణం లో సగభాగం కేంద్ర ప్రభుత్వం సగభాగం రాష్ట్ర ప్రభుత్వం నిధులు భరించి పేదలకు ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.

# గిరిజనులు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి





**పీవీటీజీ లబ్ధిదారులకు 402 ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ**

**ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** గిరిజనులు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఇంద్రవెల్లి సిరికొండ మండలలు కలపి 402 మంది పివిటిజి లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ రాజరిషా, ఎంపీ గోడం నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఇందిరమ్మ ఇండ్ల మం జూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. లబ్ధిదారులు ఆర్థిక అభ్యర్థులను ఎదుర్కోవలసిన పరిస్థితుల్లో స్వయం సహాయ సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు తీసుకోని ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ప్రతి మండలానికి ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇల్లు కోసం ఒక అసిస్టెంట్ ఇంజనీరు (ఏఐ) ను నియమించామని, వారు పరిర క్షణతో పాటు సాంకేతిక సహాయాన్ని అందిస్తారని తెలిపారు. ప్రభుత్వాలు అందిస్తున్న పథ కాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యమైన ఇండ్లను నిర్మించాల న్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపిడిఓ జీవన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం, అధికారులు, కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సన్మానం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి హెూండా షోరూంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీసీసీబీ మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి హాజరయ్యారు. 8 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఉన్నతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధ్యాయులే కారణమని, విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు ఆయన పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో షోరూం ఎండీ నకుల్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ప్రిన్సిపాల్ డాక్టర్ శివకృష్ణ

**విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా చేతుల మీదుగా అవార్డు**

**సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది : డాక్టర్ శివకృష్ణ**



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 5 (ప్రభాత సమాచారం)** బోధన, అభ్యాసం, పరిపాలనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన బోథ్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివకృష్ణ ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డుకు ఎంపికయ్యారు. టీచర్స్ డేను పురస్కరించుకొని శుక్రవారం హైదరాబాద్ లోని శిల్పకళావేదికలో ఏర్పాటు చేసిన 'గురుపూజోత్సవం' కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, డైరెక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకృష్ణ మాట్లాడుతూ.. ఉత్తమ ప్రిన్సిపల్ గా ఎంపిక చేసిన టీజీటీడబ్ల్యూఆర్ ఈఐ అడిషనల్ సెక్రెటరీకి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల అధ్యాపకుల సమిష్టి కృషి, అంకితభావంతో ఇది సాధ్యమైందని తెలిపారు. విద్యారంగంలోకేవలం జ్ఞానాన్ని మాత్రమే అందించడం కాకుండా విద్యార్థుల జీవితాలను సమాజానికి ఉపయోగప డేలా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అన్నారు. కళాశాల అనేది ఒక కుటుంబం లాంటిదని, ఇక్కడ ప్రతి విద్యార్థి, అధ్యాపకులు, సిబ్బంది లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు. ఈ అవార్డు స్ఫూర్తితో మరెన్నో విజయాలు సాధించి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిద్దామని పిలుపునిచ్చారు.




- వరద సహాయం ఉమ్మడి జిల్లాకు రూ.10 కోట్లు..
- ఉమ్మడి జిల్లాలో 3 జిల్లాలకు కేటాయింపు
- ఒక జిల్లాకు 5కోట్లు
- భారీ వరదల నేపథ్యంలో అత్యవసర పనులకు నిధుల విడుదల
- తీవ్ర నష్టం వాటిల్లిన రోడ్ల మరమ్మత్తు పనులు ప్రారంభించాలి
- జిల్లా కలెక్టర్లకు పూర్తి అధికారాలు
- 'గిరి' గ్రామాల్లో బీటీ రోడ్లకు రూ.13.12కోట్లు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టం జరిగిన పలు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జిల్లాకు పది కోట్ల చొప్పున నిధులు విడుదల చేసింది. అత్యవసర సమస్యల పరిష్కారం కోసం ఈ నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో ప్రధానంగా ధ్వంసం అయిన రోడ్ల మరమ్మతులకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ... ఆయా జిల్లాల కలెక్టర్లకు పూర్తి అధికారాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ముంపు జిల్లాలకు... జిల్లాకు పది కోట్ల చొప్పున అత్యవసర నిధులు విడుదల చేశారు. 50 సెంటీమీటర్లు పైగా వర్షపాతం నమోదయి... భారీగా ఆస్తి నష్టం జరిగిన జిల్లాలకు తక్షణ అవసరాలు కోసం పది కోట్ల చొప్పున విడుదల చేశారు. అంతకు మించిన సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైన జిల్లాలకు ఐదు కోట్ల చొప్పున నిధులు విడుదల చేశారు. ఇందులో భాగంగానే నిర్మల్ ఆదిలాబాద్ ఆసిఫాబాద్ జిల్లాలకు 10 కోట్ల చొప్పున నిధులు విడుదల కాగా... మంచిర్యాల జిల్లాకు ఐదు కోట్ల నిధులు విడుదల అయ్యాయి.

**రోడ్ల మరమ్మతులకు తొలి ప్రాధాన్యం...**

ప్రభుత్వం వరద సహాయం కింద తక్షణం విడుదల చేసిన జిల్లా పదికోట్ల నిధులలో ఎక్కువగా భారీ వర్షాలకు నష్టం జరిగిన రోడ్ల మరమతులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. రోడ్ల మరమ్మతులతో పాటు వరదల వల్ల నష్టం జరిగిన ఇతర అత్యవసర పనులకు నిధుల ఖర్చు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

**కలెక్టర్లకు పూర్తి అధికారాలు...**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలతో నష్టం జరిగిన రోడ్ల మర మ్మత్తులు సహా ఇతర సమస్యల పరిష్కారం కోసం నిధులు ఖర్చు చేసే విషయంలో ఆయా జిల్లాల కలెక్టర్ల కు ప్రభుత్వం పూర్తి అధికారాలు ఇస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ ఆదిలాబాద్ ఆసిఫా బాద్ జిల్లాలకు 10 కోట్ల చొప్పున నిధులు విడుదల చేయగా...5 కోట్లు మంచిర్యాల జిల్లాకు కేటాయించారు. ఈ నిధులతో వరదల కారణంగా నష్టం జరిగిన ప్రాంతాలకు తక్షణం ఉపశమనం కలుగుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు భావిస్తున్నారు.